పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 23 | గురువారం 23-4-2026 | పేజీలు 12 | వెల 5/-



# డిపోల్లోనే బస్సులు!

## తొలిరోజు ఉధృతంగా సాగిన ఆర్టీసీ సమ్మె

**హైద్రాబాద్, ఏప్రిల్ 22 : మీడియా టుడే**

ఆర్టీసీ సమ్మె తొలిరోజు ఉధృతంగా సాగింది. చాలా వరకు బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. కార్మికులు తెల్లవారుజామునే డిపోల వద్దకు చేరుకుని బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య ఐదుశాతం బస్సులు మాత్రమే రోడ్లపైకి వచ్చాయి. సమ్మె సంగతి తెలియక బస్టాండ్లకు వచ్చిన వేలాది మంది ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. పోలీసు బందోబస్తు మధ్య పలు బస్సులు నడిపినా అవి ఏమాత్రం చాలలేదు. కేవలం జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాల మధ్య మాత్రమే బస్సులు తిరిగాయి. ఎండల తీవ్రత, గ్రామాలకు బస్సులు లేకపోవడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కండక్టర్లు కూడా సమ్మెలో ఉండటంతో హైదరాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అన్ని బస్సుల్లో ప్రయాణికులను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చారు. మరోవైపు మంచిర్యాలతోపాటు పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు ఆధార్‌కార్డు చూపించిన మహిళల నుంచి బలవంతంగా చార్జీలు వసూలు చేశారు. ఇవ్వబోమన్న మహిళలను బస్సుల నుంచి కిందికి దింపేశారు. ప్రయాణ మార్గంలో వివిధ స్టేజీల వద్ద మహిళా ప్రయాణికులు ఉన్న చోట బస్సులు ఆపకుండానే వెళ్లిపోయారు. మరోవైపు ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న చాలా మంది ప్రైవేటు వాహనదారులు ఏకంగా రెండింతల వరకు చార్జీలు వసూలు చేశారు. నేరుగా బస్టాండ్లలోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకున్నారు. హైదరాబాద్‌తోపాటు జిల్లా కేంద్రాల్లో ఆటోవాలాలు గతంలో పది, ఇరవై రూపాయలు తీసుకునే దూరానికి కూడా.. రూ.30 నుంచి రూ.50 వరకు తీసుకున్నారు. కరీంనగర్ నుంచి వరంగల్‌కు వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు కరీంనగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని, సకల జనుల సమ్మె తరహాలో పోరుబాట పడతామని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. సమ్మె రెండో రోజు గురువారం మహాధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లు, వర్క్‌షాప్ ల్లో ఆందోళనలు చేపట్టాలని కార్మికులకు సూచించింది. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తమ డిమాండ్లను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ ఇప్పుడు సమస్యలను పరిష్కరించలేమని చేతులెత్తేయడంతోనే సమ్మె చేపట్టామని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 వేతన సవరణ 30% తగ్గకుండా అమలు, కార్మిక సంఘాలను అనుమతించి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

**ప్రత్యామ్నాయ చర్యలపై సర్కారు దృష్టి**

సమ్మె కొనసాగితే.. సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాయి. ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీ కోసం గతంలో పోలీస్ నియామక బోర్డు ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అప్పుడు దరఖాస్తు చేసుకుని ఎంపిక కానివారిని పిలిచి.. తాత్కాలిక డ్రైవర్లుగా నియమించి బస్సులు నడపాలనే ప్రతిపాదన వచ్చినట్టు తెలిసింది. ఇలా 2 వేల మంది వరకు తాత్కాలిక డ్రైవర్లను తీసుకుని, పోలీసు బందోబస్తుతో బస్సులు నడపాలని భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఇక జిల్లాల్లో డిపోల వారీగా కూడా తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోజుకు డ్రైవర్‌కు రూ.1,000, కండక్టర్‌కు రూ.8,00 ఇస్తామని డిపో మేనేజర్లు ప్రకటనలు చేశారు.

# ఉగ్రవాదానికి తలొగ్గే ప్రస్తకే లేదు

**పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి నివాళులర్పించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: మీడియా టుడే**

ఉగ్రవాదం ముందు భారతదేశం తలొగ్గే ప్రసక్తే లేదని, ఉగ్రవాదులు ఏ రూపంలో వచ్చినా బదులు చెప్పి తీరుతామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్ర దాడి జరిగి బుధవారానికి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో నాటి దాడిలో ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, వివిధ పార్టీల నేతలు బుధవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తమ సానుభూతి తెలియజేశారు. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిని ప్రపంచమంతా తీవ్రం గా ఖండించింది. అనంతరం భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసింది. కాగా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటానికి తామంతా కట్టుబడి ఉన్నామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే ఎలాంటి చర్యకైనా బదులు చెప్పి తీరుతామని భారత సైన్యం స్పష్టం చేసింది.

## పోలీసు సిబ్బందికి కరదీపికలా హ్యాండ్ బుక్

**ఆవిష్కరించిన డీజీపీ శివధర్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్22: మీడియా టుడే**

పోలీసు సిబ్బంది విధుల నిర్వహణ, సర్వీసు నిబంధనలపై స్పష్టతనిచ్చే బిజినెస్ రూల్స్ అండ్ జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ హ్యాండ్‌బుక్‌ను... డీజీపీ శివధర్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలోని ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఇది పోలీసు సిబ్బందికి, అధికారులకు కరదీపికలా ఉంటుందన్నారు. వారి సర్వీసు వ్యవహారాల ఫైళ్లను పరిశీలించే క్రమంలో పాటించాల్సిన విధి విధానాలను పొందుపరిచినట్లు పేర్కొన్నారు. గతంలో తాను అదనపు డీజీపీగా పర్సనల్ విభాగంలో ఉన్నపుడు ఈ తరహా నిబంధనల ఆవశ్యకతపై చర్చించినట్లు తెలిపారు. అందుకనుగణంగానే కసరత్తు చేసి హ్యాండ్‌బుక్‌ను రూపొందించారని సర్వీస్ రూల్స్ రివిజన్ కమిటీ చైర్మన్ వై.గంగాధర్‌ను కమిటీ సభ్యులను డీజీపీ ప్రశంసించారు.

# నిండాముంచి ఇప్పుడు కమిటీలా?

**'విలీనం' హామీని మర్చిపోయిన సీఎం**

**సమ్మెకు మా సంపూర్ణ మద్దతు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**హైదరాబాద్, ఏప్రిల్ 22: మీడియా టుడే**

ఆర్టీసీని నిండా ముంచి ఇప్పుడు కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికల ముందు ఊదరగొట్టిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ మాటలు ఎందుకు మర్చిపోయారని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్యను పరిష్కరించాల్సింది పోయి అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కంటే సమ్మెను విచ్ఛిన్నం చేయడానికే రేవంత్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని విమర్శించారు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి వందల కోట్ల బకాయిలను విడుదల చేయకుండా ఆర్టీసీని దివాలా తీయించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందన్నారు. సీఎం మొండివైఖరి వీడాలని, తక్షణమే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, 32 డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలనే చూపుతోందని రాంచందర్‌రావు అన్నారు. కమిషన్ విధి విధానాలు, నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడిందన్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. కాగా, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు వైఖరేనని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శించారు.

# నేడే తొలిదశ పోలింగ్

## బెంగాల్‌లో తొలిదశలో 152 స్థానాలకు ఎన్నికలు

**జాబితాలో తాజాగా 139 మంది పేర్లు చేర్చిన ఈసీ**

**బయటి వ్యక్తులకు హోటళ్లలో ఆశ్రయం ఇవ్వొద్దని ఆదేశం**

**ఈవీఎంలపై ఇంక్, అత్తరు, రసాయనాలు పూస్తే చర్యలు**

**తమిళనాడులో ఒకే విడతలో 234 స్థానాలకు ఎన్నికలు**



**కోల్‌కతా, ఏప్రిల్ 22: మీడియా టుడే**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ రాష్ట్రంలో మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో గురువారం 152 సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ట్రైబ్యునళ్ల ద్వారా కేసులు పరిష్కారమైన ఓటర్ల వివరాలతో బూత్‌ల వారీ జాబితాలను ఎన్నికల సంఘం(ఈసీ) బుధవారం విడుదల చేసింది. దీంతో వారంతా మొదటి దశ ఎన్నికల్లో ఓటేయడానికి అవకాశం లభించింది. ట్రైబ్యునల్ ఆదేశాలతో తాజాగా మరో 139 మందిని ఓటర్ల జాబితాలో చేర్చారు. దీంతో తొలిదశలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 3,60,77,310కి చేరింది. ట్రైబ్యునల్ విచారణలు ఈ నెల 27 వరకూ కొనసాగనున్నందున రెండో దశ పోలింగ్‌కు సంబంధించిన ఓటర్ల జాబితా ఇంకా సిద్ధం కాలేదు. ఈలోగా మరికొందరి పేర్లు జాబితాలో చేరే అవకాశం ఉంది. బెంగాల్‌లోని మరో 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. ఇదిలా ఉండగా, తొలిదశ ఎన్నికల నేపథ్యంలో స్థానిక నియోజకవర్గానికి చెందని వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని రాష్ట్రంలోని హోటళ్లను ఈసీ ఆదేశించింది. పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొంది. కాగా, పశ్చిమబెంగాల్, తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో ఈసీ కీలక సూచనలు చేసింది. ఈవీఎంలపై జిగురు, ఇంక్, అత్తరు, రసాయనాలు పూయడమనేది ట్యాంపరింగ్ కిందకు వస్తుందని, దీన్ని తీవ్రమైన ఎన్నికల నేరంగా పరిగణించి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఓటింగ్ సరళిని గుర్తించడానికి కొన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలు ఈవీఎం బటన్లపై ఇటువంటి పదార్థాలు పూస్తున్నట్లు నివేదికలు వచ్చిన నేపథ్యంలో ఈసీ ఈ మేరకు చర్యలు తీసుకుంది.

**తమిళనాడులో 234 స్థానాలకూ..**

తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గురువారం ఒకే దశలో పోలింగ్ పూర్తి కానుంది. బరిలో నిలిచిన 4,023 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని మొత్తం 5.73 కోట్ల మంది ఓటర్లు నిర్ణయించనున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగనున్న ఈ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ గట్టి భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి బుధవారం సాయంత్రమే పటిష్ఠ పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లింది. ఈ ఎన్నికల్లో మొత్తం 1,06,418 ఈవీఎంలను వినియోగించ నున్నారు. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు, టీవీకే పార్టీల మ?ధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్న అంచనాలతో సాగుతున్న ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ముదస్తు చర్యలు చేపట్టింది. మొత్తం 75,064 పోలింగ్ కేంద్రాల్లో 5,949 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. దాదాపు 1.5 లక్షల మంది భద్రతా బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నాయి.

# ఆచారాలపై తీర్పులివ్వలేం

**నైతికతకు, ప్రజలకు నష్టం కలిగించనంతవరకూ కాదనలేం**

**ప్రభుత్వ జోక్యంపై సార్వత్రిక ప్రమాణాలు నిర్ణయించలేం: సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: మీడియా టుడే**

ఒక మతానికి సంబంధించిన ఆచారం అవసరమా? కాదా? అని నిర్ణయించే ప్రమాణాలను ప్రకటించటం అసాధ్యమేమీ కాకపోయినా చాలా కష్టమైన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నైతికతకు, శాంతిభద్రతలకు, ప్రజల ఆరోగ్యానికి నష్టం చేయనంతకాలం.. ఒక మతంలోని ఓ ప్రత్యేకమైన వర్గం అనుసరించే ఆచారాన్ని కాదనలేమని స్పష్టం చేసింది. సదరు వర్గానికి తమవైన సంప్రదాయాలను అనుసరించే హక్కు రాజ్యాంగం ప్రకారం ఉంటుందని తెలిపింది. శబరిమలతోపాటు దేశంలోని పలు ఆలయాల్లో మహిళల ప్రవేశంపై ఆంక్షలు, మతవిశ్వాసం, ప్రాథమిక హక్కులు తదితర అంశాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని 9 మంది సభ్యుల ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. బుధవారం సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదితోపాటు పలువురు వాదనలు వినిపించారు. ఒక ప్రత్యేక సమూహం తమ దేవుడిని ఎలా కొలుచుకోవాలన్నది ఆ సమూహానికే వదిలేయాలని, వారి విశ్వాసాల్లో జోక్యం చేసుకోవటం వల్ల సమస్య లు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. భక్తులు తమకు నచ్చిన దేవుడితో భావోద్వేగాలతో అనుసంధానమై ఉంటారని, ఆ భావోద్వేగాలను దెబ్బతీస్తే భక్తులు తీవ్రంగా స్పందిస్తారని తెలిపారు. మతం పేరుతో ఏదైనా అవినీతి, అన్యాయం వంటిది జరిగినప్పుడు కోర్టులు జోక్యం చేసుకోవచ్చుగానీ.. అటువంటిదేమీ లేనప్పుడు జోక్యం అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'మేం వేరు.. మీరు వేరు. మీ ఆలయాలకు మేము రాబోము. మా ఆలయాలకు మీరు రావద్దు అంటూ విభజన రేఖలు గీయటం వల్ల హిందూ సమాజానికి నష్టం వాటిల్లుతుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వివక్షలను తొలగించటానికే రాజ్యాంగంలో ఆర్టికల్ (2)(బీ)ని చేర్చి.. ధార్మిక సంస్థలు, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం కల్పించే సంస్కరణలు అమలు చేశారని గుర్తు చేశారు.

## కేసీఆర్, హరీశ్‌లపై చర్యలు వద్దు!

**ఎస్‌కే జోషి, స్మితాసభర్వాల్‌ల మీద కూడా.. కాళేశ్వరం కేసులో హైకోర్టు తీర్పు**

**హైదరాబాద్, ఏప్రిల్ 22 మీడియా టుడే**



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అవకతవకలు, నిర్మాణపరంగా తలెత్తిన లోపాలు, అందుకు బాధ్యులను నిగ్గు తేల్చటానికి ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా.. కేసీఆర్, హరీశ్‌రావు తదితరులపై తదుపరి చర్యలకు ఉపక్రమించరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కమిషన్ విచారణ సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని, తమ వాదనలు వినలేదని, కాబట్టి కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోకుండా కట్టడి చేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, సీఎంవో మాజీ కార్యదర్శి స్మితా సభర్వాల్ హైకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జీవో 6ను రద్దు చేయాలని కోరారు. వీటిపై బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం, 1952'లోని సెక్షన్ 3 ప్రకారం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ ఏకపక్షమో, చట్టవిరుద్ధమో కాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# నాచారం చెరువుల దుస్థితికి ముగింపు దిశగా చర్యలు

**- పటేల్ కుంట సుందరీకరణకు మార్గం సుగమం**

**- ఎమ్మెల్యే వినతిపై హైడ్రా కమిషనర్ హామీ**




**ఉప్పల్, ఏప్రిల్ 22(మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం డివిజన్‌లో చెరువుల నిర్లక్ష్య పరిస్థితి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ముఖ్యంగా గుర్రపుడెక్క, వ్యర్థ రసాయన జలాలు పేరుకుపోవడంతో దోమల సమస్య అధికమై, స్థానికులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఈ సమస్య పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే రూ.30 కోట్ల వ్యయంతో హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు నిధులు మంజూరు చేయించగా, ఆ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.పటేల్ కుంట చెరువు కూడా పూర్తిగా పూడికతో నిండిపోయి, అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో, చెరువును సుందరీకరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.చిన్న చెరువు కావడంతో తక్కువ వ్యయంతోనే పనులు పూర్తి చేయవచ్చని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆగదు RTC జేఏసీ




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 22**
ఆర్టీసి రక్షణ కోసం,సమస్యల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఏప్రిల్ 22 మొదటి డ్యూటి నుండి జరుగుతున్న సమ్మె జయప్రదం చేయాలని గద్వాల ఆర్టీసీ జేఏసీ నాయకులు కోరారు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ జేఏసీ నాయకులు సమ్మెను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తా మన్నారు ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి 2021 వేతన సవరణ 30% ఫిట్మెంట్ తో అమలు చేయాలి 2025 వేతన సవరణ అమలు చేయాలి మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ప్రతినెల 400 కోట్లు ఆర్టీసి కి చెల్లించాలన్నారుఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలి ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి ఆర్టీసి ఉద్యోగులపై పనిభారాలు తగ్గించాలి కండక్టర్ డైవర్లపై కేఎంపిఎల్ ఈపీకే వేధింపులు మానుకోవాలి ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొని ఆర్టీసికి ఇవ్వాలి ఆర్టీసి స్థలాలను ఈవీ బస్సులకు ఇవ్వరాదు.అద్దె బస్సులను అద్దె బస్సుల డ్రైవర్లను ఆర్టీసిలో విలీనం చేసుకోవాలి (గతంలో మాదిరిగా జాతీయం చేసుకోవాలి) గ్రేటర్ హైదరాబాద్ జోన్లో పనిచేస్తున్న సిబ్బందిని కరీంనగర్ జోన్,హైదరాబాద్ జోన్లకు బలవంతగా బదిలి చేసే ఉత్తర్వులను రద్దు చేయాలి 2019 సమ్మె కాలంలో నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలి మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి కార్మిక ఐక్యత వర్ధిల్లాలి రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలి రిటైరైన ఉద్యోగుల బకాయిలను అన్నిటినీ చెల్లించాలి చెల్లించటంతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్క రించాలనే డిమాండ్లతో వారు సమ్మెకు దిగినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పరమేశ్వరయ్య భాస్కర్ ఆర్ఎన్ రెడ్డి ప్రసాద్ కెవి చారి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కాళేశ్వరం కమిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు స్వాగతించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు చేపట్టవద్దన్న హైకోర్టు వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. కమిషన్ విధానంలో నిబంధనలు పాటించలేదన్న అంశాన్ని న్యాయస్థానం స్పష్టంచేయడం కీలక పరిణామమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని గతంలోనే తాను చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తిని తీర్చిందని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్‌సభలో ప్రస్తావించానని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని వివరించానని తెలిపారు. కాళేశ్వరం విషయమై నాడు లోక్‌సభలో మాట్లాడిన ప్రతి సారి కూడా పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపారని, అటువంటి ప్రాజెక్ట్ విషయంలో రాజకీయం చేయడం సరికాదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం వల్ల లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీరు మరియు పరిశ్రమలకు నీటిని అందిస్తుందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడం కూడా గమనించదగ్గ విషయమని తెలిపారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్టీసీ సమ్మె ప్రభావం, ఖమ్మంలో తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకం



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**
ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సమ్మె ప్రారంభమైన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో బస్సు సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దీంతో రోజువారీ ప్రయాణాలు చేసే ప్రయాణికులు గణనీయమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం డిపో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. బస్సు సేవలను కొనసాగించేందుకు రోజువారీ ప్రాతిపదికన తాత్కాలికంగా డ్రైవర్లు, టికెట్ పరిశీలకులను నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు.టికెట్ పరిశీలకుడిగా పనిచేయాలనుకునే అభ్యర్థులు పదో తరగతి అసలు ఉత్తీర్ణత ధ్రువపత్రంతో ఖమ్మం డిపోను సంప్రదించాల్సి ఉంటుంది. అలాగే, కనీసం 18 నెలల అనుభవం కలిగిన భారీవాహన అనుమతి పత్రం ఉన్న వారు తమ అసలు డ్రైవింగ్ అనుమతి పత్రంతో ఖమ్మం డిపోలో నమోదు చేసుకుని రోజువారీ డ్రైవర్‌గా పనిచేసే అవకాశం పొందవచ్చు.రోజువారీ వేతనంగా టికెట్ పరిశీలకులకు రూ.800, డ్రైవర్లకు రూ.1000 చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెంటనే ఖమ్మం డిపోను సంప్రదించాలని సూచించారు.ఈ విషయాన్ని ఖమ్మం డిపో నిర్వాహకుడు మేడా శివప్రసాద్ తెలిపారు. సమ్మె పరిస్థితుల్లోనూ బస్సు సేవలను కొనసాగిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు తక్కువ చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వసతులు

## అదనపు కలెక్టర్ నర్సింగరావు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 22**
జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో బుధవారం ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో మైనర్ రిపైర్స్ గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు.వసతి గృహంలో డ్రైనేజీ నీటిని బయటకు పంపించే మురుగు కాలువ దెబ్బతినడంతో ఇంకుడు గుంత నిర్మించేందుకు ప్రతిపాదనలు చేయాలన్నారు సెప్టిక్ ట్యాంక్ కుంగి పోవడంతో ప్రహరీ గోడ పాక్షికంగా కూలిపోవడంతో మరమ్మత్తులు చేయిస్తా మన్నారు జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలతో పాటు గురుకుల కస్తూర్బా విద్యాలయాల్లోనూ అవసరమైన మైనర్ రిపైర్స్ చేయించేందుకు సంబంధిత వార్డెన్స్ ఇంజనీరింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుం దన్నారు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 26 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు వసతి గృహంలోని సౌకర్యాలపై అక్కడి విద్యార్థులతో అధికారులు మాట్లాడారు అనంతరం అదనపు కలెక్టర్ ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ రవి ప్రకాష్ ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా ఎంపీడీవో అజహార్ మొహిద్దిన్ పంచాయతీరాజ్ ఏఈ భరత్ కుమార్ రెడ్డి వార్డెన్ నరేష్ పాల్గొన్నారు

# నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**చర్చికాంపాడ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి**

**-ప్రకాష్ నగర్, చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జి ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్‌ల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు, పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 22, 2026:**
భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి వేళ రామ సహాయం

**44 గ్రామాల్లో తాగునీటి కష్టాలకు ఎంపీ రఘురాం రెడ్డి చెక్**

**రూ.35 లక్షల నిధులతో ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు**

**వారం రోజుల్లోనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**



ఖమ్మం: వేసవిలో భానుడు భగభగలాడుతుండటంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల (ఎం పి ఎల్ ఎ డి ఎస్) నుంచి రూ.35 లక్షలు మంజూరు చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.?దప్పిక తీర్చే 'ఎంపీ లాడ్స్ జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాలోని 44 గ్రామాల్లో రూ.35,20,000 నిధులతో కొత్తగా చేతిపంపులను ఏర్పాటు చేయించనున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా.. ఇప్పటికే కొన్ని ప్రారంభమయ్యాయి. దీనివల్ల వృద్ధులు, మహిళలకు దూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకునే కష్టాలు తప్పనున్నాయి.?వారం రోజుల్లోనే పనులు పూర్తి కావాలి..?నిధుల అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను పట్టాలెక్కిం చాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. .క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.? తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నిధులు కేటాయించినందుకు స్థానిక సర్పంచ్ లు, ప్రజలు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మీడియా టుడే
గురువారం,ఏప్రిల్23, 2026

# అంగన్వాడి కేంద్రాలలో పోషక పక్వాడ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**నడిగూడెం, ఏప్రిల్ 22 (మీడియా టుడే):**



వేణుగోపాలపురం గ్రామం అంగన్వాడీ కేంద్రాలలో పోషక పక్వాడ గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించటం జరిగిందిప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు సిద్ధం కావడమే పోషణ్ పక్వాడా ముఖ్య లక్ష్యం దీనిలో భాగంగా పిల్లలు అక్షరాలు ,అంకెలు ,పద్యాలు ప్రదర్శించటం జరిగింది గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడి ద్వారా లభించే సదుపాయాలను వినియోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత చెప్పడం జరిగింది. అదేవిధంగా పిల్లలు వైద్య మరియు పోషణ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ బాలింత తల్లులు మరియు కిషోర్ బాలికల కొరకు కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, అంగనవాడి టీచర్లు చిట్టెమ్మ, లక్ష్మమ్మ, గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య ,ఉపసర్పంచ్ సంపతి వీరబాబు, ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి ,టీచర్లు ,ఆశా వర్కర్లు ఆయాలు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి

**మునగాల, ఏప్రిల్ 22 (మీడియా టుడే)–;**



మహానీయుడు అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాలని గ్రామస్తులు తెలిపారు. మునగాల మండలం సీతానగరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలన చేశారు. గ్రామంలో ఉన్న యువత ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని రచించి హక్కుల్ని కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని గ్రామస్తులు తెలిపారు. అంబేద్కర్ ఒక కులాన్ని ఒక మతాన్ని ఉద్దేశించి రాజ్యాంగ రాయలేదని ప్రజలందరి హక్కుల కోసం రాజ్యాంగ రచించారని అలాంటి మహనీయులను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లు ప్రసాద్ రావు, కొల్లు నాగేశ్వరరావు, లెక్కల సుధాకర్, పల్లపు శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు పడిశాల నాగరాజు, పుల్లూరి సింహాద్రి , పుల్లూరి శివాజీ, వార్డు మెంబర్ ఉపేందర్, సూరేపల్లి శ్రీకాంత్ , పి.ఉపేందర్, వీరయ్య, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘోర బస్సు ప్రమాదం

**కోతిరాంపూర్ బైపాస్ రోడ్డు వద్ద లారీని ఢీకొట్టిన**

**కరీంనగర్ డిపో-2కు చెందిన బస్సు**

**ప్రమాదంలో ప్రయాణికులకు తీవ్ర గాయాలు.**


**ప్రైవేటు డ్రైవర్ల ప్రయోగం వికటించింది..**

**ప్రయాణికుల ప్రాణాలతో అధికారుల చెలగాటం..**

**ఆర్టీసీ సమ్మె ఎఫెక్ట్ తో అనుభవం లేని డ్రైవర్‌కు స్టీరింగ్ అప్పగించడమే ప్రమాదానికి కారణం..**

**హాహాకారాలు చేసిన ప్రయాణికులు తృటిలో తప్పిన పెను ప్రమాదం..**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 22 :**



కరీంనగర్ నుండి వరంగల్ వెళ్లే ఆర్టీసీ బస్సు కోతి రాంపూర్ బైపాస్ రోడ్డు వద్ద ఘోర ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె కారణంగా కొత్తగా బస్సు నడుపుతున్న ప్రైవేట్ డ్రైవర్ శ్రీధర్ అతివేగం ,అజాగ్రత్త , అవగాహన రాహిత్యం వల్ల బస్సు ప్రమాదానికి గురైంది . కరీంనగర్ టు డిపోకు చెందిన టీఎస్ 22 టి 6931 నెంబర్ గల బస్సు కరీంనగర్ నుండి బుధవారం ఉదయం వరంగల్ బయలుదేరింది . కోతి రాంపూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే లారీని ఢీ కొట్టి అదుపు తప్పి మధ్యలో ఉన్న డివై డరను ఢీ కొట్టి ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ప్రయాణికులను బస్సు అత్యవసర ద్వార అద్దాలు పగలగొట్టి సురక్షితంగా కిందికి దించారు. గాయాల పాలైన ప్రయాణికులను వెంటనే కరీంనగర్ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయల పై దృష్టి పెట్టి తాత్కాలిక పద్ధతిలో డ్రైవర్ కండక్టర్ల నియామకానికి నోటిఫికేషన్లు విడుదల చేయగా పదవ తరగతి ఆధార్ కార్డు హెవీ లైసెన్స్ ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసి బస్సులు అప్పగించారు అయితే అవగాహనరాహిత్యం వల్ల కొత్తగా చేరిన డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బస్సు ప్రమాదానికి గురైంది. అయితే సమ్మెను అణచి వేసేందుకు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ప్రభుత్వం అని ఆర్టీసీ కార్మికులు ఆరోపిస్తున్నారు. అనుభవం లేని డ్రైవర్ కు స్టీరింగ్ అప్పగించడమే ప్రమాదానికి కారణమని కార్మికులు , ప్రజలు ఆరోపిస్తున్నారు

# మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 22 (మీడియా టుడే)**



మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో వారికి అందుతున్న చికిత్స, మందుల పంపిణీ, ఆహారం గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమయపాలనను తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

# డబుల్ బెడ్ రూంలకు కరెంట్, మంచినీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## పగడాల మల్లేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నిరుపేదలకు ఖమ్మం నగర పాలక సంస్థ 15వ డివిజన్ అల్లీపూరం డబుల్ బెడ్ రూం,లు కేటాయించిన ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించక పోవడం సరైంది కాదని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సంబధిత డబుల్ బెడ్ రూం లను పగడాల మల్లేష్ సిపిఐ 14,15వ డివిజన్ల నాయకులతో సందర్శించి నివాస గృహాల ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం కొత్తగూడెం, అల్లీపూరం రోడ్డు వెడల్పు లో ఇండ్లు కోల్పోయిన వారికి నగరంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ఆల్లీపూరం డబుల్ బెడ్ రూం లలో ఇళ్లను కేటాయించారని కనీసం కరెంట్ సౌకర్యం లేదని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాత్కాలికంగా ప్రభుత్వం కరెంట్ సరఫరా ఇచ్చిందని అట్టి కరెంట్ సమస్య మంగళవారం అర్ధాంతరంగా కరెంట్ డిపార్ట్మెంట్ వారు కట్ చేశారని నివాస ప్రజలు ఆవేదన చెందడంతో అధికారులతో మాట్లాగా కరెంట్ మరళా ఇచ్చారని తెలిపారు. భాధ్యత గల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కరెంట్ లేకుండా ప్రజలు ఎట్లా నివసిస్తున్నారో చూడక పోవడం మంచి పద్ధతి కాదన్నారు. డబుల్ బెడ్ రూం లకు శాస్విత పరిష్కారం కోసం డబుల్ బెడ్ రూం లకు ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మంచి నీటి సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అల్లీపూరం కొత్తగూడెం ప్రాంతంలో కనీస నివాసాలు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం,లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అల్లీపూరం డబుల్ బెడ్ రూంల ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రావూరి సోందయ్య, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ముద్రబోయిన అప్పారావు, మాకబోయిన నాగేశ్వరరావు,రాపోలు కొండలు, ప్రతానపు ప్రసాద్, డబుల్ బెడ్ రూం,ల నివాస ప్రజలు వీరబాబు,భూమా వెంకటి, వట్టికొండ లక్ష్మి, జంగాల బాబు, టి. నాగేశ్వరరావు, షేక్.సహీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కీర్తి ప్రతిష్టలు పెంచాలి

## సర్పంచ్ దున్న శ్రీనివాస్

**నడిగూడెం, ఏప్రిల్ 22 ( మీడియా టుడే):**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. సర్పంచ్ దున్న శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల కీర్తి ప్రతిష్టలను పెంపొందించేందుకు విద్యార్థినిలను చదువులో ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందని అన్నారు. గత రెండు విద్యాసంవత్సరాలుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో 100 శాతం ఫలితాలను సాధించడం పట్ల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ ను ఆయన అభినందించారు. జేఈఈ మెయిన్స్ లో కూడా ఇద్దరు విద్యార్థినిలు సెలెక్ట్ కావడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. పేద పిల్లలకు గురుకులాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని అన్నారు. నడిగూడెంలో గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి విన్నవించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. వేసవి




సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం రోజునే తమ పిల్లలను పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఇంటర్మీడియట్ లో మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు జూన్ లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా ఉండేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలకుహోం వర్క్ ఇచ్చినందున సెలవుల్లో పూర్తి చేసేలా తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికులు తక్షణమే సమ్మె విరమించి విధుల్లోకి రావాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 22 :**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ప్రజా శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేస్తున్న.ఆర్టీసీ లో రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు అందులో 40 లక్షల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.వారు ఉద్యోగ రీత్యా,విద్యా,వైద్య అవసరాలకు ప్రయాణం చేస్తున్నారు.ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 అంశాల్లో 29 అంశాలకు ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉందిమిగిలిన మూడు అంశాలపై చర్చిస్తున్నాం.మేము రాగానే వేసిన మొట్ట మొదటి కమిటీ సీనియర్ ఐఏఎస్ లతో వేశాంఅధికారుల కమిటీ తో ఐదు గంటలపైగా చర్చిస్తుండగానే సమ్మెకు పోతున్నామని మధ్యలో వెళ్లిపోవడం ఇది కుట్ర లో భాగమే..ఇటీవల జగిత్యాల సభలో మహా లక్ష్మీ ప్రయాణం కేసీఆర్ అవహేళన గా మాట్లాడారువెంటనే ఆర్టీసీ పై కుట్రలో భాగంగానే గతంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు గా ఉన్న హరీష్ రావు సమ్మె పై కార్మికులను ప్రోత్సహించారు.మహా లక్ష్మీ పథకాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారుఉప ముఖ్యమంత్రి రాష్ట్రంలో లేరు ఆర్టీసీ డిమాండ్స్ పై చర్చిస్తున్నాని అధికారులు చెప్పారు. అయినా వినకుండా ఎవరితో ఫోన్ లో మాట్లాడి సమ్మె కి వెళ్ళారు.ఆర్టీసీ కార్మికులకు 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాం..1134 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చాంరాష్ట్ర రవాణా శాఖ పక్షాన పని భారం లేకుండా కార్మిక చట్టాలు లోపలే చేశాం.గతంలో 12 గంటలు వాహనం నడపడం వల్ల మరునాడు హాఫ్ ఉండేది..వాళ్ళు ఎలా అంటే అలా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మేమే పని భారం లేకుండా చేయాలని చూస్తున్నాం మేము శ్రమ దోపిడి చేయదలచుకోలేదువిలీనం,యూనియన్ ల అంశాలపై ప్రభుత్వం పరిగణన లో ఉంది.ప్రభుత్వం నెలకి ఆర్టీసీకి 300 కోట్ల,అవసరమైనప్పుడు 400 కోట్లు ఎంత అవసరం ఉంటే అంత ఇస్తుందిఆర్టీసీ లో సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి 250 మందికి పైగా ఉద్యోగాలు ఇస్తున్నాం.పేద ప్రజల లైఫ్ లైన్ ఆర్టీసీ..ఆర్టీసీ ని నిర్వీర్యం చేసే కుట్రలు చేయద్దు.పేద ప్రజల రవాణా వ్యవస్థ బాగుండాలి,పని చేస్తున్న 40 వేల కుటుంబాల ఉద్యోగుల బాగుండాలినిరసనలు చేసే వారు బస్ డిపోల్లో చేసుకోండి.. ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు.మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి కమిటీ వేశాం , మేము కమిటీ కి 4 వారాల సమయం అడిగాం.ప్రభుత్వం తో కూర్చొని మాట్లాడాల్సిన అంశాలు నాయకత్వం వహించిన వారు రిటైర్డ్ అయిన వారు,ఉద్యోగాలు చేయని వారు ఉన్నారు.గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరించింది. .ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఎండీ కి ప్రిన్సిపల్ సెక్రటరీ కి తెలియకుండా ఆదరాబాదరాగా విలీనం అంశాన్ని తెచ్చారు ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరకు రండి కూర్చొని మాట్లాడండి. మహా లక్ష్మీ పథకం నచ్చ నంత మాత్రాన మీరు ఆర్టీసీ పై కుట్రలు చేస్తున్నారురాజకీయ వ్యూహంగా దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు.పేద ప్రజల ప్రయాణానికి సంబంధించి ఉద్యోగులకు నాయకత్వం వహిస్తున్న వారు సంస్థ పరిరక్షణ దృష్ట్యా, ప్రయోజన దృష్ట్యా సమ్మె విరమించాలి అధికారులు ఆర్టీసీ కార్మికులు సమ్మె కి పోతున్నారని ఊహించలేదు.డిప్యూటీ సీఎం చెన్నై లో ఉండడం వల్ల మాట్లాడలేకపోయండిపో వారిగా సమీక్ష చేసి పని ఒత్తిడి ఉన్న దగ్గర తగ్గించేందుకు సిద్ధం.మేము కింది స్థాయి నుండి వచ్చాం..ఆర్టీసీ కుటుంబాల తో 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అనేక సార్లు ఇంటరాక్ట్ అయ్యారుఉద్యోగస్థులు అక్కా చెల్లెలు,అన్న దమ్ములు ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యవహరించాలి.29 అంశాలపై వెంటనే మేము టేబుల్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం..ఇప్పటికిప్పుడు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం ఆర్థిక పరమైన అంశాలను కూడా ప్రభుత్వం భారం మోయడానికి సిద్ధంగా ఉందివిలీనం,సంఘాల ఏర్పాటు, పీఆర్సీ కూడా ప్రభుత్వం పరిష్కరిస్తుంది మూడు సాంకేతిక అంశాలపై కమిటి రిపోర్ట్ అందిస్తుంది.అధికారుల సంప్రదింపులు కొనసాగుతుండగానే కమిటీ లోని వికాస్ రాజ్, దాన కిషోర్, సందీప్ కుమార్ సుల్తానియ మీ అంశాలపై సానుకూల దృక్పథంతో ఉండేవారు.ఒకటో తారీఖు జీతాలు ఇస్తున్నాం పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నాం.సమ్మె దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంగత ప్రభుత్వం యూనియన్ లను రద్దు చేసినప్పుడు ఎందుకు అడగలేదుఈవీ బస్సులు 2018 లో స్టార్ట్ అయ్యాయి అది కేంద్ర ప్రభుత్వ స్కీమ్..ముఖ్యమంత్రి లేఖ రాశారు.ఈవీ బస్సుల కారణంగా ఒక్క ఆర్టిసి ఉద్యోగి నీ కూడా తొలగించం.దేశ వ్యాప్తంగా 14 వేల బస్సులు ఇస్తుండగా తెలంగాణ కి 2 వేల బస్సులు ఇస్తున్నారుకాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ బస్సులు తీసుకొస్తున్నారు. ఆర్టీసీ అనేక సంస్కరణలు తీసుకొస్తుంది.బేషరతుగా సమ్మె విరమించండి మీ సమస్యలు పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రతిపక్ష పార్టీకి కావాల్సింది దోపిడీసేము వచ్చిన తర్వాత 2800 బస్సులు కొనుగోలు చేశాం2017 పీఆర్సీ ఇచ్చాం.. 2013 బాండ్స్ 280 కోట్లు ఇచ్చాంసర్వీసు నుండి శాశ్వతంగా రిమూవ్ అయిన వారికి 250 మందికి ఉద్యోగాలు ఇచ్చాం.మూడు సంవత్సరాల పిరియడ్ ను 2 సంవత్సరాలకు తగ్గించాంఆర్టీసీ డిపో లు ఎవరి సొత్తు కాదు.హైదరాబాద్ లో ఇబ్బందులు కలగకుండా ఎంఎంటీఎస్, మెట్రో సర్వీసులు ఫ్రీక్వెన్సీ పెంచాలని చెప్పాంఆర్టీసీ ఉద్యోగులను రవాణా శాఖ మంత్రి గా కోరుతున్న.మీ నిరసన ప్రజాస్వామికంగా ప్రభుత్వం గుర్తించే విధంగా ఉండాలిమాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,హరీష్ రావు ఆర్టీసీ సమ్మె తో రాక్షసానందం పొందుతూ మహిళా ప్రయాణికులను ఇబ్బంది కలగజేయవద్దు.తెలంగాణ అక్కా చెల్లలు దాదాపు 300 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు.

# ఈ లేఖితో మారేనా నా రేఖ

**నా గురించి పట్టించుకుంటారని ఆశిస్తూ..**

**నా పేరు గ్రామపంచాయతీ భవనం ఎర్రుపాలెం మండల కేంద్రం**

**మానవీయ కలెక్టర్ కు నమస్సుమాంజలులు**



**మీడియా టుడే మధిర:**

ప్రజలకు సేవలు అందించాలనే నా మహా లక్ష్యానికి కొందరు దుర్బుద్ధి, దురాలోచన,మొరటు సాంప్రదాయజ్ఞులు రగిలించిన ద్వేషాగ్ని కీలల్లో చిక్కి అచేతనంగా ఉండిపోయాను. 5,500 మంది ప్రజలకు నిరుపయోగంగా నిషిధవస్తులో బిక్కు బిక్కు అంటూ దిగాలుగా ఉన్న. ఇంతటి అలక్ష్యానికి గురైన నాపై ఇప్పటికి ప్రభుత్వం రూ.10 లక్షలు నిధులు ఖర్చు చేసింది. చూస్తూనే 12 ఏళ్లు గడిచిపోయాయి. మీరు దృష్టి సారించి శ్రద్ధ వహిస్తే నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఎర్రుపాలెం మండల కేంద్రం ప్రజానీకానికి చేరువవుతాను. అన్ని సౌకర్యాలతో ఆశించిన స్థాయిలో సేవలు అందిస్తాను. కావాల్సిందల్లా ప్రత్యక్ష చొరవ మీరు శ్రద్ధ తీసుకొని నన్ను సందర్శించినచో నామీద పెట్టిన సొమ్ముకు తగిన ఫలితం దక్కుతుంది.నా ప్రాస్తావన రెండు మూడు పాలకమండలుల కాలం గడిచిపోయింది.నాలుగోవ పాలకమండలి అధికార పీఠంపై ఆసీనమైనది.నిరీక్షణ తప్ప నివృత్తి లేదు నన్ను పూర్తిచేసే రోజుల కోసం నా సేవలకై ఎదురుచూసే ప్రజల కోసం తపించే నేను ఒక్కింత ధైర్యాన్ని కూడగట్టుకొని గోడు వెళ్ళబోసుకుంటున్నాను కాస్త దయ ఉంచండి. ఆర్యా.. మండలంలోని అతి పెద్ద గ్రామ పంచాయతీగా ఉన్న మండల కేంద్రం నూతన నిర్మాణం గ్రామపంచాయతీ భవనాన్ని నేను. ఎర్రుపాలెంతో పాటు శివారు గ్రామలైన కేసిరెడ్డిపల్లి, రామచంద్రపురం (ఎస్సీ కాలనీ) రెడ్డిపాలెం ,బీసీ కాలనీలకు సేవలందించాల్సి ఉంది. గడిచిన కాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా కేవలం మూడు సెంట్లు ముక్కోణపు బందెల దొడ్డి స్థలంలో అరకొర వసతులతో కూడిన శిథిలావస్థ భవనం (పాతది) లో కాలం వెళ్లదీస్తున్న. ఈ నేపథ్యంలో ఆధునిక వసతులతో కూడిన భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. అది కూడా గ్రామంలోని ఓ దాత పది సెంట్లు స్థలాన్ని దానంగా ఇవ్వడంతో అప్పటి సర్పంచి నంద్రు విలియం పంచాయితీ భవన (నూతన)నిర్మాణం చేయి తలపెట్టారు. అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనతో భవన్ నిర్మాణం చేయించారు. తుదిమెరుగులకు నిధులు చాలక అసంపూర్తితో ప్రారంభానికి నోచుకోలేదు. తదుపరి 2014లో నూతన పాలకవర్గం పగ్గాలు చేపట్టారు మిగిలిన పని పూర్తి చేయుటకు రూ. 3 లక్షలు ప్రభుత్వ నిధులు విడుదల చేసింది గ్రామంలోని కొందరి వర్గ పోరు, ఆధిపత్యం, విషపు టాలోచనలు వెరసి పనులు చేపట్టకుండా వదిలివేశారు. దాంతో మరో ఐదు ఏళ్ళు గడిచిపోయింది తర్వాత వచ్చిన సదురు పాలకమండలి సైతం అసంపూర్తి పంచాయతీ భవనం జోలికి పోలేదు శిథిలావస్థలో ఉన్న పాత భవనానికి ముసలమ్మకి కొత్త కోక కట్టినట్లు రంగులు దిద్దుకొని పాలన కొనసాగించడం విచిత్రమే కదా! ఇలాంటి దుస్థితి కొనసాగుతుంటే ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఏమైందనేది ప్రశ్నార్థంగా ఉంది. స్థల దాతలు సైతం నాపై పెట్టుకున్నఆశలు నెరవేరక నిరుత్సాహంగా చూస్తున్నారు. ఇప్పటికైనా తమబోటివారు తగు చర్యలతో భవనం ప్రారంభించి సుగమం చేసి నా లక్ష్యం నెరవేరుస్తారని ఆశిస్తూ....

ఇట్లు
నిర్లక్ష్యానికి గురైన గ్రామపంచాయతీ
భవనం ఎర్రుపాలెం

# దోపిడీ వ్యవస్థ అంతానికి పోరామే మార్గం

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 22 )**

వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో, పార్టీ ఆవిర్భావ దినం సందర్భంగా పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి మేకల కనకారావు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, కనకారావులు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి లక్ష్యంతో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా, పీడిత ప్రజల పక్షాన దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా 1969లో ఆవిర్భవించింది సిపిఐ ఎంఎల్ పార్టీ అని తెలియజేశారు. రివిజనిష్టు, నయా రివిజనిష్టుల నుండి తెగ తెంపులు చేసుకొని బలమైన విప్లవోద్యమ పోరాటాలను నిర్వహించడం కోసం మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ పుట్టినరోజు సందర్భంగా పురుడు పోసుకుందని గుర్తు చేశారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేకమంది అమరుల వెలలేని త్యాగాలు ఉన్నాయన్నారు.దేశంలో పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి నిరోధకంగా మారాయని, కార్పొరేట్ శక్తులకు, బడా కంపెనీలకు బాసటగా మారాయని తెలియజేశారు. లౌకికత్వాన్ని పాతరేస్తూ కలిసి ఉండే ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రలకు తెరతీస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందని మాటలతో కాలం వెళ్ళబుచుతుందని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చనగాని సాంబయ్య, చింతమళ్ళ అంజయ్య, కామల్ల శ్రీను, పోటు శ్రీహరి, సిహెచ్ లక్ష్మయ్య, అరుణోదయ నాయకులు గండు నాగేష్, జిలకర ముత్తయ్య, కోటయ్య, బిక్షం, ఐ ఎఫ్ టి జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కథనం భావోద్వేగంతో అనుసంధానం కావాలి

**గీతం కార్యశాలలో కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచన**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 22 :**

ప్రభావవంతమైన కథనం భావోద్వేగపరంగా అనుసంధానం కావాలని, ఉమ్మడి అంశాలతో, సులభంగా అర్థమయ్యేలా ఉండాలని అనుభవజ్ఞురాలైన కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచించారు. అదే సమయంలో వ్యంగ్యం, మితిమీరిన హాస్యం, విమర్శ లేదా సున్నితమైన అంశాల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో అధ్యాపకులలో స్వీయ-అభివృద్ధి, వృత్తిపరమైన భావప్రకటనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో బుధవారం 'సంభాషణ, ప్రభావం' అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన జూజర్ తన విస్తృత నైపుణ్యం నుంచి, ఆమె సమర్థవంతమైన నాయకత్వం, భావ ప్రకటనలో వాటి పాత్రను నొక్కి చెబుతూ, 'నాలుగు ఎం'లు - లక్ష్యం, సభ్యులు, మనస్తత్వం, పద్ధతి సమర్థవంతమైన నాయకత్వం, సంభాషణలో వీటి పాత్రను వివరించారు. అభ్యాసం యొక్క ప్రాముఖ్యత గురించి చెబుతూ, జూజార్ 'మూడు ఈ'లు -- వ్యక్తిత్వ ప్రభావం, శక్తివంతమైన భంగిమలు, అధికారంతో సంబంధం లేకుండా ప్రభావితం చేయడం, కథన శైలులను విడమరచి చెప్పారు. హార్వర్డ్ ప్రొఫెసర్ అమీ కడ్డీ అంతర్దృష్టులను ప్రస్తావిస్తూ, ఆమె అధిక, అల్ప శక్తి భంగిమల ప్రభావాన్ని ప్రదర్శించారు, తద్వారా 'మనస్సు శరీరాన్ని ప్రభావితం చేస్తుంది, ఆ శరీరం తిరిగి మనస్సును తీర్చిదిద్దుతుంది' అనే భావనను తెలియజేశారు. సంభాషణలోని అంశాల సాపేక్ష ప్రాముఖ్యతను జూజర్ మరింత వివరిస్తూ, సంక్షిప్త వివరణ (10 శాతం), సహానుభూతి మ్యాపింగ్ (20 శాతం), భావవ్యక్తీకరణ (70 శాతం) ఉంటుందన్నారు. ఈ కార్యశాలలో పాల్గొన్నవారు తమను తాము పరిచయం చేసుకునేటప్పుడు, లేదా సంస్థకు ప్రాతినిధ్యం వహించేటప్పుడు విశ్వసనీయత లేదా నైతికత, భావోద్వేగం, తర్కం లేదా హేతువులను సమర్థవంతంగా ఉపయోగించడంపై మార్గదర్శనం చేశారు. కథాకథనాన్ని ఒక శక్తివంతమైన సంభాషణ సాధనంగా పరిగణించడం ఈ కార్యశాల ప్రధాన లక్ష్యం. పాత్ర, సందర్భం,సంఘర్షణ, పరిష్కారం, సందేశం వంటి కీలకమైన కథన నిర్మాణాలను జూజర్ వివరించారు. 'సంఘటన-చర్య-ప్రయోజనం', 'నిర్మాణం-భాగస్వామ్యం-విశ్లేషణ' వంటి ఆచరణాత్మక విధానాలను కూడా ఆమె ప్రవేశపెట్టారు. రవిశంకర్ అయ్యర్ నటించిన వీడియోల ఆధారంగా, ప్రభావవంతమైన కథాకథనం ఎటువంటి ప్రభావాన్ని సృష్టించగలదో ఆమె వివరించారు. ఈ కార్యశాలలో, విద్యాపరమైన ప్రభావం కోసం కథలు చెప్పడంపై ఒక మాస్టర్ క్లాస్ నిర్వహించి, ఉపన్యాసాలు చెప్పే విధానాన్ని మెరుగుపరచడం, తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకోవడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలలో అధ్యాపకుల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. విద్యా సంస్థలలో సమర్థవంతంగా సమన్వయం సాధించడానికి, ప్రభావాన్ని చూపడానికి, సహానుభూతిని, వ్యూహాత్మక సాధనాలను ఉపయోగించుకునేలా, కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని కూడా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో వాస్తవ సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా రూపొందించిన ముఖాముఖి చర్చలు, ఆచరణాత్మక దృశ్యాలు, విశ్లేషణాత్మక అభ్యాసాలున్నాయి. ఈ కార్యశాలను సీఏఐఏకు చెందిన మోసెస్ కోటికెలా సమన్వయం చేశారు.

# నేను ఆరోగ్యంగానే ఉన్నాను

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టు డే, ఏప్రిల్ 22:** తాను ఆరోగ్యంగానే ఉన్నానని.. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాత్రూం నుండి వచ్చే సమయంలో కాలుజారి పడటం మూలంగా స్వల్పంగా గాయపడడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం.. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడం జరిగిందని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. భగవంతుడు కృపతో.. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో.. కార్యకర్తల అభిమానంతో అతి త్వరలో ప్రజా సేవలోకి రానున్నట్లు తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రము సద్వినియోగం చేసుకోండి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్22:**

ఐకేపీ ద్వారా మండల కేంద్రంలో ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రము మండల రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యకులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. బుదవారం రోజు ఆయన స్తానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, తహసీల్దార్ అనిల్ బాబు తో కలిసి కొనుగోలు కేంద్రము ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలలో నీ రైతులకు మొక్క జొన్న కొనుగోలు కేంద్రము ను అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే ఈ కేంద్రం మంజూరు చేసినట్లు వివరించారు. గిట్టు బాటు ధరలను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు , మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ బడిబాట కార్యక్రమం

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 22)**



బుధవారం కల్మలచెరువు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ కల్మల్చెరువు ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు గ్రామ ప్రథమ పౌరుడు( సర్పంచ్) బచ్చులకూరి శ్రీను జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం కొరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ నాణ్యమైన విద్య బోధన మధ్యాహ్న భోజన వసతి ఉచిత పాఠ్యపుస్తకములు విశాలమైన తరగతులు ప్రశాంతమైన వాతావరణంతో కూడిన పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కల్మలచెరువు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో సంబరం: నాయకత్వ లక్షణాలు పెంచుతున్న వినూత్న బోధన




**జగదేవ్ పూర్ :ఏప్రిల్ 22 (మీడియా టుడే)**

జగదేవ్ పూర్ మండలం ఇటిక్యాల ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీ సైదులు హాజరై మాట్లాడుతూ.. పాఠశాల చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రశంసించారు. విద్యార్థులచే సభా నిర్వహణ చేయించడం వల్ల వారిలో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మా రెడ్డి పాఠశాలలో 'గ్రాడ్యుయేట్ డే' నిర్వహించడాన్ని అభినందించగా, గ్రామ సర్పంచ్ శ్రీమతి దీనా రాజలింగం మాట్లాడుతూ.. పాఠశాల నాణ్యమైన విద్యను అందిస్తోందని, దీనికి నిదర్శనంగా తన కూతురుని కూడా ఇక్కడే చేర్పిస్తానని ప్రకటించారు.ఉప సర్పంచ్ నరేష్ గ్రామస్తులందరూ ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కోరుతూ, పాఠశాలకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కార్యదర్శి రేఖా గారు పిల్లల ప్రదర్శనలను మెచ్చుకుంటూ, గ్రామస్తుల నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్ గారు మాట్లాడుతూ.. నర్సరీ నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఉత్తమ బోధన అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ నగర్ పేరెంట్స్ చేసిన నృత్యం, ఎల్కేజీ విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో నాయకులు రాజు, వార్డు సభ్యులు భాస్కర్, స్వామి, చైర్మన్ హంసమ్మ, ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, భవాని, కంరోద్దీన్, అనురాధ, సుశీల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

**కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ - పట్టణంలోని ఫిల్టర్ బెడ్ పాఠశాలలో అంగరంగ వైభవంగా కాన్వోకేషన్ డే ఉత్సవాలు**




**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 22, 2026:**
ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన జ్ఞాన నిర్మాణం కోసం పరితపించే ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్నారని మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని, పై తరగతులకు వెళ్లుతున్న విద్యార్థులకు కాన్వోకేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ హాజరై, ఐదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల కృషి వల్ల నేడు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా నాణ్యమైన మెరుగైన విద్యను పిల్లలకు అందించడంలో ముందంజలో ఉందని కొనియాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని ఉపాధ్యాయులు అహర్నిశలు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు సహకరిస్తున్న విధానంతో మండలంలోనే ఉన్నతమైన పాఠశాలగా ఈ పాఠశాల నిలిచిందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, విద్యార్థులు అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నాయని తెలిపారు. వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తూ, శాస్త్రీయ పద్ధతులలో, ప్రత్యక్ష బోధన పద్ధతులతో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నాయన్నారు. మండలంలోని అత్యధిక విద్యార్థులు ఫిల్టర్ బెడ్ ఎంపిపిఎస్ పాఠశాలలో చేరి, విద్యను అభ్యసిస్తున్నారని, ఈ పాఠశాల ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరుకాగా, ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. ముఖ్యంగా అంబేద్కర్ ఆశయాల రూపకంగా విద్యార్థులు చేసిన నృత్య రూపకం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీం పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనుక రవి,మంజుల, అమ్మ ఆదర్శం పాఠశాల చైర్మన్ దూలం అంజలి, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చారి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ కొరత, టెస్టుల లోపాలతో రోగులకు నరకయాతన

**ఎంజీఎం నుంచి కాకతీయ మెడికల్ కాలేజీకి తరలింపులో తీవ్ర అవస్థలు**

**సమన్వయం లోపంతో ఎంజీఎం-కేఎంసీ మధ్య నలిగిపోతున్న పేషెంట్లు.**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22,మీడియా టుడే.**
వరంగల్ జిల్లాలోని మహాత్మ గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రి మరియు కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల మధ్య సమన్వయం లోపం కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర వైద్య పరీక్షల కోసం ఎంజీఎం నుంచి కాకతీయ మెడికల్ కాలేజీకి పేషెంట్లను తరలించే ప్రక్రియలో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయని బాధితులు చెబుతున్నారు.

**అంబులెన్స్ కొరత - గంటల తరబడి నిరీక్షణ**
అత్యవసర పరిస్థితుల్లో కూడా అంబులెన్సులు సమయానికి అందుబాటులో లేకపోవడంతో రోగులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో అంబులెన్స్ కోసం వేచి ఉండలేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ఆలస్యంతో రోగుల ఆరోగ్య పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-పరిమిత ఓపీ సమయం టెస్టులకు ఆటంకం**
కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపీ సేవలు పరిమిత సమయంలో మాత్రమే అందుబాటులో ఉండటం మరో ప్రధాన సమస్యగా మారింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే డాక్టర్లు, టెక్నీషియన్లు అందుబాటులో ఉండటంతో, ఎంజీఎం నుంచి పంపించిన పేషెంట్లు సరైన సమయంలో పరీక్షలు చేయించుకోలేకపోతున్నారు.

**-టెక్నీషియన్లు లేరు- నిలిచిపోతున్న వైద్య పరీక్షలు-**
పలు రకాల వైద్య పరీక్షలు చేయాల్సి ఉన్నప్పటికీ, టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడం వల్ల అవి నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా ఈఈజీ (జుజు+) వంటి కీలక పరీక్షలు కూడా చేయకుండానే రోగులను తిరిగి పంపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధి సమయంలో సిబ్బంది లేకపోవడం పట్ల రోగుల బంధువులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**-నిర్లక్ష్యపు సమాధానాలు - బిక్కుబిక్కుమంటున్న బంధువులు**
కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈఈజీ (జుజు+) యంత్రం పనిచేయడం లేదని చెప్పుతూ, రోగి బంధువులకు సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారని వారు వాపోతున్నారు. దీంతో పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో, ఏమి చేయాలో తెలియక రోగి బంధువులు దిక్కుతోచని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ నిలబడాల్సి వస్తోంది. సరైన మార్గదర్శకం లేకపోవడం వల్ల పేద ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-గ్యాస్ట్రో సేవల్లో గందరగోళం -- ఎండోస్కోపీకి ప్రైవేట్ దారి**
గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు ఉన్నారని ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు పేషెంట్లను కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. అయితే అక్కడికి వెళ్లిన తరువాత “మన దగ్గర ఎండోస్కోపీ సదుపాయం లేదు” అంటూ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు.
ఒక ఆసుపత్రి నుంచి మరొక ఆసుపత్రికి తిరుగుతూ చివరికి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి రావడం వల్ల పేద రోగులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-పరికరాల లోపాలు - సాంకేతిక సమస్యలతో సేవలు నిలిచిపోవడం**
ఆసుపత్రిలో ఉన్న పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడం, మిషన్లు వేడెక్కడం వంటి సాంకేతిక సమస్యలు కూడా రోగులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. టెస్టులు చేయాల్సిన సమయంలో యంత్రాలు పనిచేయకపోవడంతో పేషెంట్లు తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

**-అటెండర్ లేక ఇబ్బందులు రోగి బదువులకు మరింత కష్టం**
ఎంజీఎం ఆసుపత్రి నుంచి కాకతీయ మెడికల్ కాలేజీకి పేషెంట్లను పంపించే సమయంలో వారి వెంట అటెండర్ లేదా నర్సింగ్ సిబ్బంది పంపకపోవడం మరో సమస్యగా మారింది. దీంతో రోగి బంధువులకు ఏమి చేయాలో అర్థం కాక తిరిగి వెనుదిరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పేద ప్రజలు ఈ పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, మనోవేదనకు గురవుతున్నారు.

**-ప్రాణాపాయం దిశగా రోగి పరిస్థితులు - బంధువుల ఆవేదన**
ఒకవైపు అంబులెన్స్ కొరత, మరోవైపు టెస్టులు సకాలంలో జరగకపోవడం వల్ల రోగులు ఎంజీఎం మరియు కాకతీయ మెడికల్ కాలేజీ మధ్య నలిగిపోతున్నారు. ఈ పరిస్థితులు కొన్నిసార్లు ప్రాణాపాయం దిశగా దారి తీస్తున్నాయని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు.

**-తక్షణ చర్యలు తీసుకోవాలి - ప్రజల డిమాండ్**
ఈ సమస్యలపై వెంటనే స్పందించాలని, అంబులెన్స్ సదుపాయాలను పెంచాలని, టెక్నీషియన్ల విధులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పరికరాలను సక్రమంగా నిర్వహించాలని ప్రజలు, రోగుల బంధువులు ప్రభుత్వ అధికారులను మరియు వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**-ఇతర జిల్లాల నుంచి వచ్చిన పేద రోగులకు తీవ్ర ఇబ్బందులు**
ఇతర ప్రాంతాలు, ఇతర జిల్లాల నుంచి కూడా మహాత్మ గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రి మరియు కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నమ్ముకొని అనేక మంది రోగులు వస్తున్నారు. అయితే ఇక్కడికి చేరుకున్న తర్వాత సమన్వయం లోపం, సౌకర్యాల కొరత వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు “పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం” అని అధికారులు చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో మాత్రం పేద, నిరుపేద కుటుంబాలే ఎక్కువగా నష్టపోతున్నాయని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆశతో వచ్చే ఈ రోగులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమయానికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ అధికారులు, సంబంధిత విభాగాలు తక్షణం స్పందించాలని రోగి బంధువులు కోరుతున్నారు.

# సాయిరాం ఎంక్లేవ్ లో పాండురంగారెడ్డి పర్యటన

**అమీన్ పూర్ /పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 22 :**
అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సాయిరాం ఎన్క్లేవ్ కాలనీలో అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పర్యటించారు. కాలనీవాసులు ఎదుర్కుంటున్న సి సి రోడ్, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డి ఈ వెంకటరమణ, ఘావ సునీల్,మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లూరి రాములు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 22, 2026:**



జనగణన -2027 కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల గణనపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ వివరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి నిర్వహించనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. రోజురోజుకు ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం వేళలో ప్రక్రియ నిర్వహించేలా కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. తమ జాబితాలోని ఇండ్ల గణన కొరకు ముందుగా ఆయా ఇండ్ల యజమానులకు సమాచారం అందించినట్లయితే సమయానికి అందుబాటులో ఉంటారని, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమయపాలన పాటించాలని, ఇండ్ల గణన కొరకు నియమించబడిన అధికారులు ఎన్నికల విధులు నిర్వహించారని, అనుభవంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందిస్తున్న శిక్షణలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రక్రియ నిర్వహించే సమయంలో తలెత్తే సందేహాల నివృత్తి కొరకు గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు హాజరు కాని వారు తరువాత ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమానికి హాజరై ఇండ్ల గణన ప్రక్రియపై అవగాహన పొందాలని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, ఎన్నికల నిర్వహణ జనగణన పై ఆధారపడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మండలంలోని కిష్టంపేటలో గల డిగ్రీ కళాశాల లో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎం పి ఎస్ ఓ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ట్రైనర్లు సురేందర్, గోపికృష్ణ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 22**



మొక్కజొన్న కొనుగోళ్ల మాటున ప్రభుత్వం లేనిపోని కొర్రీలను విధిస్తూ రైతులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తు ఒదని బాసు హనుమంతు నా యుడు ఆరోపించారు. ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ (గంజి) నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులుపార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది కంటే మొక్కజొన్న సాగు రెట్టింపు అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలులో అనేక ఆంక్షలు విధిస్తూ ఎకరానికి 25 కుంటలు మాత్రమే తూకం వేస్తామని అందులోనూ 14 శాతం మాత్రమే మాయిశ్చర్ ఉండాలంటూ కొర్రీలు పెట్టడం చూస్తుంటే రైతులను నష్టాల్లోకి నెట్టడమేనని అన్నారు రైతులు పండించిన మొక్కజొన్నను బేసరత్తుగా ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు లేని పక్షంలో మొక్కజొన్న రైతుల పక్షాన ఆందోళనలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. మార్కెట్ కు రైతులు పది రోజుల క్రితమే మొక్కజొన్నను తీసుకువస్తే టోకెన్ ఇచ్చి కూడా కాట వెయ్యడం లేదని ఆరోపించారు. మొక్కజొన్న కొనుగోలను ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు..? రైతులు రోజువారిగా ఎండలకు వానలకు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు అని అన్నారుగన్ని బ్యాగులు లేవని చెప్పుకోవడం ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా సిగ్గుచేటు అని గన్ని బ్యాగులు అందించలేని ప్రభుత్వం రైతులకు ప్రజాపాలన- ప్రజలే మా ద్యేయం వారి అభివృద్ధి మా లక్ష్యం అంటూ అబద్ధాలు తప్ప పాలన ఏవిధంగా చేయాలని ఆలోచన చేయడం లేదు అని ఆరోపించారు. రైతులకు కనీస ధర ఇవ్వకుండా మళ్లీ గన్ని బ్యాగులు బయట తెచ్చుకోవాలని హమాలి(70 రూపాయలు) మీరే భరించాలని ముందుగానే డబ్బులు వసూలు చేయడం రాష్ట్ర ప్రభుత్వం యొక్క సిగ్గుచేటు అని మండిపడ్డారు. సకాలంలో మొక్కజొన్నను కొనుగోలు చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు కోటేష్ బీచుపల్లి కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ జగదీష్ చంటన్న నరసింహులు చిత్తరీ కిరణ్,మోహన్ యాదవ్ మోనేష్ వెంకటేష్ నాయుడు జాంపల్లి భరత్ సింహారెడ్డి శేఖర్ నాయుడు తిమ్మప్ప గౌడ్ శ్రీకాంత్ గోవిందు డ్యామ్ శ్రీను రాము మాలిక్ అంజి రజిని బాబు నరసింహులు స్వామి వీరేష్ వీరప్ప వడ్డే శ్రీను కృష్ణ రవి మోహన్ ముని గోవిందు ఆంజనేయులు యుగంధర్ జైపాల్ తిప్పయ్య రమేష్ సిద్దు నరసింహులు తిమ్మప్ప రాజు హరి కృష్ణ మధు గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# క్రీడల్లో గెలుపోటములు సహజం
## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు




**పాల్వంచ : ఏప్రిల్ 22 (మీడియా టుడే)**
క్రీడల్లో గెలుపోటములు సహజమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్వంచ సంగం ప్రీమియర్ లీగ్ సీజన్ 4 టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ నాగా సీతారాములు హాజరయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మెంటం బలరాం చింతల లక్ష్మణ్, పిల్లి సర్వేశ్, తిరుమలరెడ్డి శరత్, బోరం యేసు, రెంటాల సుందర్రావు పాల్వంచ మండలం కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం రాము లతో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, మాదక ద్రవ్యాలు వదిలి క్రీడల పట్ల మక్కువ చూపి మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని క్రీడా స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి సమస్య పరిష్కార మార్గాలకు పాటుపడాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం గ్రామ సర్పంచ్ బానోతు రవికుమార్,నాగారం సర్పంచ్ దారావత్ స్వప్న ,45వ డివిజన్ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్ , నారాయణరావుపేట ఉప సర్పంచ్ సంతోష్, ఓబీసీ పట్టణం అధ్యక్షులు జయప్రకాష్ ,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకటేశ్వర్లు,.మోదుంపారపు గణేష్, కంటి నరేష్, పాకాల కార్తీక్, అడ్వకేట్ శోభారాణి, స్వాతి స్కూల్ చైర్మన్ నీలిమ, బృందావన్ రెస్టారెంట్ జై పార్క్ ఓనర్ జిల్, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ జర్నలిస్టు శనగ రామచంద్ర రావు, సాయిచంద్ మరియు టిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొనడం జరిగింది

# ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి: భాస్కరరావు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ...గత ప్రభుత్వం 2019లో ఆర్టీసీ కార్మికులు సమ్మెలో దిగినప్పుడు ఆర్టీసీని ప్రభుత్వ పరం చేయడం ఈ భూ ప్రపంచం ఉన్నంతవరకు జరగదని, యూనియన్లు రద్దు చేసి, నిర్లక్ష్యంగా కేసీఆర్, చేసిన వ్యాఖ్యలకు 53 రోజులుగా సమ్మె జరిగిందని తాత్కాలిక డ్రైవర్లను నియమకంతో అనేక ప్రమాదాలు జరిగాయని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ కార్మికులకు ఎన్నికలహామీ నెరవేర్చలేదని ఇకనైనా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అంతేకాక రెండు పి.ఆర్.సి బకాయిలు విడుదల చేయాలన్నారు, ధనిక రాష్ట్రం అయిన తెలంగాణ ఆర్టీసీ కార్మికులపై చిన్న చూపు ఎందుకనీ పక్క రాష్ట్రం ఏపీలో చంద్రబాబు ఎన్నికల హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వ పరం చేశారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి ఆర్టీసీ కండక్టర్ లు మహిళా కండక్టర్లకు డ్రైవర్లకు పనిభారం పెరిగిందని బస్సులో ప్రయాణికులు అధికమైనా 42 డిగ్రీల ఎండలో హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు ఫ్రీ బస్సులో 8 గంటలు చేయాల్సిన పని 13 గంటలు చేస్తున్నప్పటికీ వారి శ్రమని గుర్తించకుండా సమ్మె నోటీసు ముందుగానే ఇచ్చినప్పటికీ సమ్మెలో దింపటం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దురదృష్టకరమని అన్నారు, ఆర్టీసీ యూనియన్లను రద్దు చేసిన కేసీఆర్ పరిస్థితి ఏమైందో మీకు తెలుసు. మీరు అదే తప్పు చేయకుండా ఆర్టీసీలో మళ్ళీ యూనియన్లను పునరుద్ధరింపజేయాలని, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని ఆర్టీసీ కార్మిక ఉద్యోగుల న్యాయమైన కోరికలను 24 గంటల్లో పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని లేనిపక్షంలో టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని టిఎన్టియుసి తరఫున ఆర్టీసీ కార్మిక ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు, వీరితోపాటు పెనుగొండ ఉపేందర్, నరసింహారావు, గంగవరపు అనంత కుమార్, మద్దినేని శ్రీనివాస్, తన్నీరు ప్రవీణ్, పొదిలి శ్రీను, షేక్ చాంద్ జానీ, తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

**డిల్లీ రైతు ఉద్యమ నేత ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలే**

**పోతినేని సుదర్శన్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు**




**కొత్తగూడెం : ఏప్రిల్ 22 (మీడియా టుడే )లో**
ఏప్రిల్ 23, 24, 25 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభల రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించిన అతిరథ మహారథులు హాజరవుతున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ తెలిపారు, బుధవారం నాడు మంచికంటిభవన్ లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుసంఘం రాష్ట్ర మూడవ మహాసభల్లో డిల్లీ రైతు పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు క్రిష్ణన్, ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన భూమి హక్కులు సాగునీరు,కనీస మద్దతు ధరలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు,రుణ మాఫీ, రైతు భరోసా, పెండింగ్ లో ఉన్న అటవీ హక్కులు, త్రీ ఫేస్ విద్యుత్, దళారుల దోపిడీ పై మహాసభల్లో అన్ని జిల్లాల నుంచి హాజరయ్యే ప్రతినిధులు చర్చించి భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేస్తామని అన్నారు,ఈ సందర్భంగా పంటలు, ప్రణాళికలు అంశంపై జరిగే సెమినార్ లో వ్యవసాయ విశ్వ విద్యాలయం జానయ్య, రైతాంగ పోరాటాలు ప్రభుత్వ విధానాలు అనే అంశంపై ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు క్రిష్ణన్ ప్రసంగిస్తారని తెలిపారు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది జలసూత్రం శివరాం ప్రసాద్ మాట్లాడుతూ రైతు మహాసభల జయప్రదం కోసం సహకరించిన కొత్తగూడెం ప్రజలకు ప్రముఖులకు శ్రేయో భిలాషులకు ధన్య వాదాలు తెలిపారు, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాసభలకు హాజరయ్యే ప్రతినిదులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వాగతం సుస్వాగతం పలుకుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, భూమి హక్కుల సాధనకు ఉద్యమాలను రూపొందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ పోరాట స్ఫూర్తితో ప్రజల విముక్తి కోసం పోరాడాలి




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య పిలుపు ఇరాన్ వైపు ట్రంపు సామ్రాజ్యవాద యుద్ధాన్ని, మోడీ లొంగుబాటు విధానాన్ని వ్యతిరేకించుదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో, మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యా ప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపకులు వి ఐ లెనిన్ 156వ జయంతి సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహించారు. గుమ్మడి నరసయ్య ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా గల దోపిడీ పీడన అణిచివేత వంచన వగైరా వివక్షతలకు గురవుతున్న వివిధ సెక్షన్లకు చెందిన కొట్లాదిమంది జనాలకు లేని దేశ కాలావధులు వాటి మరియు స్ఫూర్తి ప్రదాత, స్మరణీయుడైనాడన్నారు. లెనిన్ మరణించి 150 సంవత్సరాలు అవుతున్న శ్రామిక జనాల గుండెల్లో సజీవంగా నిలిచి ఉన్నారన్నారు. ప్రపంచంలో ఇంకా ఏ రూపంలో వివక్ష నిలిచి ఉన్న దానికి గురజే జనాల గుండెల్లో ఆయన నిలిచే ఉంటాడని అన్నారు. ప్రపంచంలో ప్రప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపనగా మాత్రమే ఆయన ప్రాముఖ్యత పరిమితం కాదని సోషలిస్ట్ రాజ్యాన్ని కమ్యూనిస్టు రాజ్యాంగ తీర్చిదిద్దే ప్రయత్నంలో పలు అడుగులు ముందుకు వేశాడన్నారు. అసమానతలు లేని మానవులంతా సుఖ సంతోషాలతో వి లసిల్లేవరకు నూతన సమాజం కోసం వారు అన్వేషించాలని వారు అన్నారు. సమ సమాజాన్ని ఏర్పరచడం కోసం ఎవరికి వారు రకరకాల సిద్ధాంతాలను ప్రతిపాదించారని, అయితే అవి ఏవి శాస్త్రీ య ఆధారాల మీద నిలబడేవి కానందున ఆచరణ యోగ్యం కాక కేవలం ఊహాజనిత వాదాలయ్యాయని ఆయన అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న మాట్లాడుతూ రష్యాలో అక్టోబర్ విప్ల విజయం ప్రపంచంలో జరిగిన విజయవంతమైన అన్ని విప్లవ పాటల కన్నా అతి తక్కువ రక్తపాతంతోనే విప్లవకారులకే ఆశ్చర్యం కలిగించేతగా సులువుగా విజయం సాధించగలిగిందని అన్నారు. మార్క్సిజాన్ని ఆచరిస్తూ లేని నిజంగా అభివృద్ధి చేశారని, మార్క్సిజం లెనినిజం ముఖ్య భూమిక పేదరికం పోవాలని, పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దు కావాలని శ్రామిక ప్రజలు కార్మిక వర్గం సుఖశాంతులతో జీవించడానికి పరిస్థితులు అనుకూలంగా మార్చటానికి కార్మిక విప్లవాలు ఆవిర్భవించాయని, తీర్థ ప్రజలు కార్మిక వర్గం విప్లవ పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఆదాని అంబానీలకు కట్టు బానిసలుగా మార్చడానికి కార్మిక చట్టాలను మారుస్తున్నారని, రైతాంగాన్ని వారి పంటలను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతున్నారని, రైతాంగం ముందుకు పోయే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న ఉద్యమకారులపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ త్వరగా బెదిరింపు లేఖలు పంపటం, భయభ్రాంతులకు గురి చేయటం, భవిష్యత్తు ఉద్యమాలకు ప్రజలు భాగస్వాములు కాకుండా చేయటానికి పథక రచన చేస్తున్నారని ఆయన విమర్శించారు. భారతదేశంలో పేదరికం, దోపిడి, అసమానతలు పెరిగిపోతున్నాయని పాలకులు వాటిని పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఫలితంగా, ప్రజా ఉద్యమాలు ఉద్భవిస్తున్నాయని ఆయన అన్నారు. 2026 మార్చి 31 నాటికి భారత దేశంలో నక్సలిజం పూర్తిగా తుడిచిపెడతామని మోడీ, అమిత్ షా డెడ్ లైన్ విధించారని ఆయన నక్సలిజం అంతం కాలేదని, బహిరంగ కార్యకలాపాల నిర్వహిస్తున్నటువంటి ఉద్యమకారులపై బెదిరింపు లేఖలు, నోటీసులు పంపటం సరికాదని ఆయన అన్నారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు,సివై పుల్లయ్య, జి రామయ్య, ఆవుల అశోకు,బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, ఏ వెంకటరెడ్డి,మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, సిహెచ్ శిరోమణి, టి ఝాన్సీ,పి శోభ, కే శ్రీనివాస్ లాల్ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం డిమాండ్

**ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలి**

**పెండింగ్ మిల్లు వెంటనే విడుదల చేయాలని ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం**

**మీడియా టుడే మధిర:**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే యోచనలో కుట్రపన్నుతుందని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గామస్ జోగయ్య మండిపడ్డారు. ఎర్రుపాలెం మండలం కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని స్థానిక మండలం పరిషత్ అధికారి బి సురేంద్రకు బుధవారం వినతిపత్రం అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి బిల్లును తీసుకురావడం వలన ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని ధ్వజమెత్తారు. కూలీలకు రెండు దఫాల ఆన్లైన్ ఫోటోలు తీయాలనే నిబంధన విధించి ఫోటోలు తీయడం వలన కూలీలు నడి ఎండలో నడిచి పోయి ఫోటోలు దిగాలంటే అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఫోటోలు దిగటానికి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో వడదెబ్బ తగిలి ప్రాణాపాయ స్థితి సంభవించవచ్చని ఆవేదన చెందారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రెండుసార్లు ఫోటో దిగే నిబంధన ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయించాలని షరతులు విధించడం వలన భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పన్నాగాలు పన్నుతుందని విమర్శించారు.ఉపాధి హామీ చట్టం నుండి




కేంద్ర ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ చట్టానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం వలన కూలీలకు పని దొరకడం లేదని ఆవేదన చెందారు. కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కూలిఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులు బడ్జెట్లో కేటాయించాలని పేర్కొన్నారు. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు టెంటు, మంచినీళ్లు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగులవంచ వెంకట రామయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, నక్క పుల్లారావు, పెద్ద కోటియా తదితరులు పాల్గొన్నారు

# జుఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ఏఐఎఫ్‌టీయూ (న్యూ) డిమాండ్**

**సమ్మెకు సంఘీభావం ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గం, ప్రభుత్వంపై**

**కార్మిక సంఘాల విమర్శలు**


**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22మీడియా టుడే.**
ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐఎఫ్‌టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. కార్మికుల సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం తెలిపారు.గత 41 రోజుల క్రితమే ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేయడం సమస్యల పరిష్కారానికి సరైన సంకేతంగా కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మికుల్లో నమ్మకం కల్పించేలా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.కార్మికుల ప్రధాన డిమాండ్లలో భాగంగా ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి విలీనం ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, యూనియన్లను పునరుద్ధరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే వేతన సవరణ (పిఆర్సీ), బకాయిల చెల్లింపులు, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ మొత్తాలు వెంటనే విడుదల చేయాలని సూచించారు.ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటీకరణ చేయకూడదని, ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణపై పునర్విమర్శ చేయాలని కూడా కోరారు. కార్మికుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఇక రాష్ట్రంలోని ఇతర కార్మిక సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు (టీఎన్జీఓ, టీజీఓ) కూడా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇదే పరిస్థితి ఇతర ఉద్యోగులకు కూడా రావచ్చని హెచ్చరించారు.గతంలో ఆర్టీసీ సమ్మె సమయంలో జరిగిన పరిణామాలను గుర్తుచేసిన ఆయన, ప్రభుత్వాలు సమ్మెల దశకు వెళ్లకముందే సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీల ప్రకారం ఆర్టీసీ కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆర్టీసీ కార్మిక సంఘాలు కూడా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. “గివ్ అండ్ టేక్” విధానంతో చర్చలు జరిపి త్వరగా పరిష్కారం సాధించాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరేలా ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

## ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన విప్లవకారుడు లెనిన్

**దోపిడీ నివారణకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో లెనిన్ 156వ జయంతి**




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22,మీడియా టుడే.**
ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన మహా విప్లవకారుడు లెనిన్ మాత్రమేనని మార్క్సిజాన్ని కాలమాన పరిస్థితుల కనుగుణంగా అన్వయించి ఆచరణలో నిరూపించిన గొప్ప మార్క్సిస్టు యోధుడు లెనిన్ మాత్రమేనని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. దోపిడి అసమానతలకు ప్రత్యామ్నాయంగా మార్క్సిజాన్ని ఆచరించడమేనని అందుకు అనుగుణంగా కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రష్యన్ విప్లవకారుడు అమరజీవి కామ్రేడ్ వ్లాదిమీర్ లెనిన్ 156వ జయంతి సందర్భంగా స్థానిక వరంగల్ ఓంకార్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రష్యాలో బోల్సివిక్ పార్టీని స్థాపించి జార్ చక్రవర్తుల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 1917లో కమ్యూనిస్టు ప్రణాళికను రష్యాలో ఆచరణలోకి తీసుకువచ్చి ప్రపంచ శ్రామిక వర్గానికి దిక్సూచిని చూపించిన యోధుడు లెనిన్ మాత్రమేనని ఆనాడు విడిపోయి ఉన్న అనేక రష్యన్ రాష్ట్రాలను ఏకం చేసి సోవియట్ రష్యాగా మార్చి మార్క్సిజం సిద్ధాంతాన్ని అక్కడి భౌతిక పరిస్థితులకు అన్వయించి కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించి ప్రపంచ దేశాలకు ఆయువుపట్టుగా నిలిపాడని లెనిన్ చూపిన బాటలో చైనా క్యూబా కొరియా వియత్నం ఇతర లాటిన్ అమెరికా దేశాలు కమ్యూనిస్టు వామపక్ష సోషలిస్టు దేశాలుగా ఆవిర్భవించాయని అదే స్ఫూర్తితో పెట్టుబడుదారి దోపిడి పాలకులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజా చైతన్యాన్ని కల్పించి అంతరాలు లేని సమాజాన్ని నిర్మించేందుకు కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మతోన్మాద దోపిడి పాలకులకు ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా ప్రభుత్వాలు ఏర్పడేంతవరకు మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి స్థానిక నాయకులు రవి రాజు వెంకన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సైతం సిద్ధం

**సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన**

**కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్**



**కొత్తగూడెం : ఏప్రిల్ 22 (మీడియా టుడే)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చాలా కాలంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కారుణ్య ఉద్యోగాలపై ఏసీబీ విచారణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సంస్థలో మెడికల్ వ్యాలిడెషన్ కోసం ఎదురు చూస్తున్న కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని పెండింగ్ లో ఉంచిన మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు రూ.50 వేల కోట్లను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెల్లించకుండా కావాలని సింగరేణి సంస్థను నష్టాల్లోకి తీసుకెళ్లి సింగరేణి సంస్థను సర్వనాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం కలిసి , కొత్త గనులను ప్రారంభించకుండా సంస్థలో కార్మికులు అధికసంఖ్యలో ఉన్నారని మెడికల్ బోర్డు నిలిపివేశారని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అదేవిధంగా క్రమం తప్పకుండా స్ట్రక్చర్ కమిటీను నిర్వహించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కే. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, వై.వి రావు, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సందబోయిన శ్రీనివాస్, గోపి, హుమాయూన్, నితిన్, గంగారం, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు**

**చివరి ఆయా కట్టు వరకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే**

**:ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి, ఏప్రిల్ 22(మీడియా టుడే ప్రతినిధి)**
ఓదెల మండలంలోని గుండ్లపల్లి , కనగర్తి, మడక, పోత్కపల్లి, శానగొండ, బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో బుధవారం రోజున సింగిల్ విండో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడంతో పాటు మద్దతు ధరకు రైతుల ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులు వేసవిలో సాగునీరు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ నియోజకవర్గంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులకు సాగునీటికి గడ్డి పోసంత ఇబ్బంది కూడా రానీయలేదు అన్నారు. ప్రస్తుతం రైతులు ఇక నీరు మాకు వద్దు అంటున్నారు అన్నారు. రైతుల పంటల విషయంలో గాని, వరి ధాన్యం కటింగ్ విషయంలో గాని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా 40 కిలోలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడు నుంచి పది కిలోల వరకు వరి ధాన్యం కటింగ్ చేసి రైతుల పొట్ట కొట్టారు అన్నారు. ప్రస్తుతం తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు వరి ధాన్యం కటింగ్ లేకుండా మిల్లులకు ధాన్యం అందించడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం రైతులు హార్వెస్టర్ వరి పంట కోస్తున్నప్పుడు ఫ్యాన్ కొంచెం ఎక్కువగా పెట్టి తాలు, చెత్త రాకుండా చూసుకోవాలి అన్నారు. పొత్కపల్లిలో మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం నడుస్తుందని ఓదెలలో కూడా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత రైతులు పేర్కొన్నారని తప్పకుండా సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తారు అన్నారు. ఓదెల మండలంలో 2024 - 2025 లో సన్నవడ్లకు 6 కోట్ల 67 లక్షల రైతులకు బోనస్ వచ్చిందని, అదేవిధంగా 2025 - 2026 సంవత్సరంలో సన్న వడ్లకు రైతులకు 13 కోట్ల 52 లక్షల బోనస్ రావడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తానని మోసం చేసింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తొమ్మిది రోజులలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున రైతులకు ఇవ్వడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వం రైతులు మొక్కజొన్న పండిస్తే ఆ పంటలు కొనలేదని ప్రస్తుతం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంట కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొంటుంది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసిన అప్పులకు అసలు, వడ్డీ కడుతూ రైతులకు రైతు బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు రైతు బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు రైతుల పండించిన సీడ్ వరి ధాన్యమునకు క్వింటాలకు రెట్టింపు ధర ఇస్తూ హార్వెస్టర్ కటింగ్, బెరుకులు వేరడం, పంటకు కొట్టే మందులకు కూడా సీడ్ కంపెనీలే భరిస్తున్నాయి అనడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బోనస్ ఇవ్వడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ప్రస్తుతం రైతులకు సాగునీరు ఇబ్బందులు లేకుండా ఎకరంకు 40 బస్తాల నుంచి 60 బస్తాల పంట పండిస్తున్నారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని కెసిఆర్ మాటలన్నీ అబద్ధాల మూటలే అన్నారు. ప్రభుత్వమునకు సూచన చేయవలసిన కెసిఆర్ అభండాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25 లక్షల 42 వేల రైతులకు 20 వేల కోట్ల పైన రైతు రుణమాఫీ చేసింది అన్నారు. గత బిఆర్ఎస్ పరిపాలనలో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో సాగునీరు అందక పంటలు ఎండి పశువులు మేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ఈ రెండు సంవత్సరాల మూడు మాసాలలో తాను ఎమ్మెల్యేగా రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సాగునీరు పుష్కలంగా అందిస్తున్నాను అన్నారు. ప్రస్తుతం పంటలు బాగా పండి ఇక సాగునీరు మాకద్దు అంటూ రైతులే స్వయంగా చెప్పడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచ్లు, మార్కెట్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన గిగ్ కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్-గ్రేషియా

**గిగ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది: మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:**
కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిగ్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్-గ్రేషియా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా ఒక్కొక్కరికీ ?5 లక్షల ఆర్థిక సహాయం అందచేశారు.బుధవారం మంత్రి వ్యక్తిగతంగా గిగ్ కార్మికులు లోకూర్తి నరేష్, జి. శ్యామ్ సుందర్, మరియు అహ్మద్ బిన్ అబ్దుల్ ఖాదర్ కుటుంబాలకు చెక్కులను అందజేశారు. సచివాలయంలోని తన ఛాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో దుఃఖిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దృష్టికోణం నుంచి ప్రేరణ పొందిన తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికులకు బలంగా అండగా నిలిచి, అసెంబ్లీలో గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని ఆమోదించిందని మంత్రి తెలిపారు.గిగ్ కార్మికులకు ఇలాంటి రక్షణతో పాటు బలమైన సామాజిక భద్రతా వ్యవస్థ అవసరమని ఆయన పునరుద్ఘాటించారు. ఆపద సమయంలో ప్రతి కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. గిగ్ కార్మికులైనా, హమాలీలైనా, ప్రతి కార్మికుడికి ప్రభుత్వ మద్దతు మరియు రక్షణ లభించాల్సిందేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సాధ్యమైనందుకు కార్మిక శాఖ అధికారులతో నిరంతరంగా అనుసరణ కొనసాగించిన గిగ్ కార్మికుల సంఘం పాత్రను మంత్రి ప్రశంసించారు.గిగ్ కార్మికులు మరియు బలహీన వర్గాలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని, వారి హక్కులు మరియు సంక్షేమాన్ని కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన మళ్లీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానా కిషోర్, అదనపు కమిషనర్ ఈ. గంగాధర్, గిగ్ కార్మికుల సంఘం నాయకుడు సలాహుద్దీన్ తదితరులు హాజరయ్యారు.ఆర్థిక సహాయం అందించి కష్టకాలంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మరియు కార్మిక ఌ గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామికి దుఃఖిత కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసేవకై నిరంతరం పాటుపడుతున్న కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్



**గజ్వేల్ ఏప్రిల్ 22 (మీడియా టుడే)**
వార్డు ప్రతినిధి అంటే ఇలా ఉండాలి అని నిరూపిస్తున్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 14 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్. వార్డు ప్రజలు తమ తమ సమస్యలను కౌన్సిలర్ కు తెలియజేసిన 24 గంటల లోగా సమస్యను పరిష్కరించి వార్డు ప్రజల మన్ననలను అందుకుంటున్నారు కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్. విద్యుత్ , నీటి , మురుగు కాలువలు , చెత్త సేకరణ సమస్య ఏదైనా కానీ తమ పరిధిలో అయ్యేంతవరకు శ్రమించి ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా చూస్తున్నారు.ఇంటర్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించిన కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 400 పైగా మార్కులు, ద్వితీయ సంవత్సరంలో 900 పైగా మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిన వార్డులోని ప్రతిభావంతులైన విద్యార్థులు, విద్యార్థినులను స్థానిక సంతోషిమాత దేవాలయం ఆవరణలో పలువురి సమక్షంలో సత్కరించడం నిజంగా గర్వకారణమనీ వారి కృషి, పట్టుదల సమాజానికి ఆదర్శం కావాలని పలువురు వార్డు ప్రజలు కొనియాడుతున్నారు. సత్కారం పొందిన విద్యార్థులుఇంటర్ ద్వితీయ సంవత్సరం మేడోజు వర్షిణి 984 -(ఎ.హబ్ ఫస్ట్ ర్యాంకు)బొమ్మ ప్రణవి. 981గుండు శ్రీ క్రుతి 964జంగం సుశాంత్ 943అమీర్ అలీఖాన్ 929 అవునూరి వాసుకి 926హురియా 928హాని షోహబ్ హుస్సేన్ 924మరియుఇంటర్ మొదటి సంవత్సరంమేడోజు సంహిత 466స్టేట్ 3తీఏ థీఖఅని అన్నారెడ్డి గారి వెన్నల 463కట్ట బ్రుంద 463వెల్పుల రాధిక 445యశస్విని 441అయేషా. 433యశ్వంత్. 431కొమురవెల్లి సాకెత్ 420 లు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

**మర్కుక్ ఏప్రిల్ 22 (మీడియా టుడే)**



మర్కుక్ గ్రామంలో రంగనాయక స్వామి ఆలయంలో గత మూడు నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వామి వారి రథాన్ని ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో వాడవాడలా ఊరంతా తిప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఆయన వెంట మర్కుక్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి సర్పంచ్ బుల్లి రాణి పుట్ట రవి, కొండల్ మరియు వార్డుసభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిజం నిలకడగా తెలుస్తుంది ఎన్సీ సంతోష్ గుప్తా

### ఇది తెలంగాణ ప్రజల విజయం

**గజ్వేల్ ఏప్రిల్ 22 (మీడియా టుడే)**



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు గౌరవ హైకోర్టులో ఊరట లభించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.సి. సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విజయం కేవలం పార్టీది మాత్రమే కాదని, మొత్తం తెలంగాణ ప్రజల విజయమని అభివర్ణించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన హైకోర్టు, ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. పీసీ ఘోష్ కమిషన్ తన విచారణలో ఎలాంటి కనీస నిబంధనలు పాటించలేదని ఆయన విమర్శించారు. 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ రిపోర్ట్ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లేందుకే కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. సత్యం ఎప్పుడూ జయిస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సాధించిన ప్రగతిని ఎవరూ చెరిపివేయలేరన్నారు..

## రైల్వే డిఆర్ఎం కి వినతి పత్రం అందజేసిన మందమర్రి బిజెపి పార్టీ నాయకులు



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 22, 2026**

మందమర్రి పట్టణంలోని రైల్వే స్టేషన్ కి వచ్చిన సికింద్రాబాద్ రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణ రైల్వే జిఎం ను మందమర్రి పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి రైల్వే స్టేషన్ సంబంధించి పలు సమస్యల మీద వినతి పత్రం ఇచ్చారు. ఇందులో ప్రధానమైనటువంటి సమస్య మందమర్రి రైల్వే స్టేషన్లో సింగరేణి. రామగిరి ప్యాసింజర్. కాగజ్నగర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలపాలని గత కరోనా సమయంలో ఇవి హాల్టింగ్ నీ ఎత్తివేయడం జరిగిందని. మరల ఈ రైలను హాల్టింగ్ ఇవ్వాలని , టికెట్ కౌంటర్ ని మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దివి దీక్షితులు. మల్యాల రాజమల్లు. రోడ్డమోహన్. పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్. శనిగరపు శ్రీనివాస్. ఉపాధ్యక్షులు గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ప్రజల ఇబ్బందులను వివరించి సిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కాట శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 22**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ బుధవారం సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి 271-అమీన్‌పూర్, 270-బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు. కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు అధ్వానంగా మారడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు.

## మంత్రి దామోదర్ రాజనరసింహ క్యాన్సర్ అవగాహన గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:**

తెలంగాణ ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహా, గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచవ్యాప్త కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్‌లోని తన నివాసంలో క్యాన్సర్ నివారణ మరియు అవగాహనపై గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు.నిర్వాహకులు "ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన డ్రైవ్ రన్" గురించి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమం క్యాన్సర్ అవగాహన మరియు నివారణను ప్రోత్సహించేందుకు దాదాపు 130 దేశాల్లో నిర్వహించబడుతోంది.ఈ సందర్భంగా మంత్రి ప్రచార కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను అధికారికంగా ప్రారంభించారు. "గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్" 2026 అక్టోబర్ 11న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.అలాగే, గత సంవత్సరం అదే వేదికలో జరిగిన కార్యక్రమంలో స్థానికంగా సుమారు 35,000 మంది, ప్రపంచవ్యాప్తంగా 130 దేశాల నుంచి 3 లక్షలకు పైగా మంది పాల్గొన్నారని వారు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ ఫౌండేషన్ కృషిని మంత్రి దామోదర్ రాజనరసింహ ప్రశంసించారు.క్యాన్సర్ సంరక్షణపై ప్రభుత్వ చర్యలు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న పలు చర్యలను మంత్రి వివరించారు .రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు ప్రారంభ దశలో గుర్తింపుకు క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాల ఏర్పాటు అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ కేంద్రాలు మరియు కీమోథెరపీ సేవల అందుబాటు క్యాన్సర్ రోగులకు మద్దతు వ్యవస్థలు ఎంఎన్జే క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మరియు నిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక సూపర్-స్పెషాలిటీ క్యాన్సర్ చికిత్స సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రేస్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి మరియు యశోద ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ సాయి కుమార్ రెడ్డి హాజరయ్యారు.


## జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు విజయకేతనం

### అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు

### జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో మెరిసిన గురుకుల విద్యా సంస్థల విద్యార్థిని,విద్యార్థులు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:**

జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు విజయకేతనం ఎగురవేస్తూ జాతీయ స్థాయిలో తమ ఆధిపత్యాన్ని చాటుకోవడం, కార్పొరేట్ విద్యా సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా మహాత్మ జ్యోతిభా పూలే బీసీ, సాంఘిక, గిరిజన, మరియు మైనారిటీ సంక్షేమ గురుకులాల విద్యార్థులు అసాధారణ పర్సంటైల్‌తో అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులకు, తలిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.పేదరికంలో ఉన్న విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంలో ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. అత్యుత్తమ విజయాలు సాధించడానిక దిశానిర్దేశం చేసిన విద్యార్థుల గురుకులాల బోధనా సిబ్బంది, అధికారుల కృషిని కొనియాడారు. ప్రభుత్వ సదుపాయలను అందిపుచ్చుకొని నిరంతరం శ్రమించి ఫలితాలు సాధించిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, సొసైటీ కార్యదర్శి శ్రీమతి కె. సీతా లక్ష్మి గారు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సాంఘిక సంక్షేమ గురుకులాల (#TGSWREIS) నుండి సుమారు 337 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించి రికార్డు సృష్టించారు. గౌలిదొడ్డి జూజు విద్యార్థి ్. నవదీప్ 98.39 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో సాధించగా, సత్య స్వరూప్ (97.99), యశ్వంత్ (95.70), మరియు ఖ. శ్రీ వర్ష (94.64) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. మొత్తం 109 మంది విద్యార్థులు 80 పర్సంటైల్ కంటే ఎక్కువ సాధించి సంస్థ కీర్తిని పతాక స్థాయికి చేర్చారు.గిరిజన సంక్షేమ గురుకులాల (TGTWREIS) విద్యార్థులు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏకంగా 270 మంది అడ్వాన్స్‌డ్ పరీక్షకు ఎంపికయ్యారు. కె. శివ ప్రసాద్ 99.15 పర్సంటైల్‌తో ప్రభంజనం సృష్టించగా, ధీరావత్ సిద్దు (94.70), పత్లావత్ యోగిరాజ్ నాయక్ (93.33) మరియు చౌహాన్ ప్రవీణ్ (93.45) తమ విద్యా నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఎస్టీ కేటగిరీలో మొకళ్ళ శరత్ చంద్ర జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు.మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకులాల (MJPTBCWREIS) నుండి 314 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 69 మంది అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. ఇందులో 37 మంది బాలురు, 32 మంది బాలికలు ఉండటం విశేషం.మైనారిటీ సంక్షేమ గురుకులాల (TGMREIS) నుండి 33 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌కు ఎంపికయ్యారు. సయ్యద్ అబ్దుల్ సమద్ 98.78 పర్సంటైల్‌తో టాపర్‌గా నిలవగా, బి. రిషికేష్ (98.65), ఎస్. రాజేష్ (96.56), మరియు ఎండి. జైదాన్ (95.73) అత్యుత్తమ స్కోర్లు సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు.తెలంగాణ గురుకులాల నుండి ఇంతటి భారీ స్థాయిలో విద్యార్థులు జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల్లో రాణించడం పట్ల విద్యా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం కల్పించిన అత్యాధునిక వసతులు, ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ మరియు విద్యార్థుల పట్టుదల వల్లే అట్టడుగు వర్గాల బిడ్డలు ఐఐటీ (IIT), నిట్ (NIT) వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడుగుపెట్టగలిగారని అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.




## యువ క్రీడాకారులకు అండగా ఎన్నారై రవి పాలవరం

### ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి,



**అనంతగిరి ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:**

బుధవారం పాలవరం గ్రామంలో ఎన్నారై రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేసిన అనంతరం ఎన్నారై రవి మాట్లాడుతూ. గ్రామ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గ్రామంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.కబడ్డీ పోటీలతో పాటు పలు క్రీడా కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. గ్రామ యువత క్రీడల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ పాల్గొని రవి చేస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ రామానుజాచార్యుల 1009 జయంతి సందర్భంగా. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.



**మునగాల ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:**

మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం లో ఉన్న శ్రీ రామానుజాచార్యుల. స్వయంభు.విగ్రహానికి. తదుపరి. ఉత్సవ విగ్రహానికి. దేవాలయం లో. బొడ్డు మండపం. పై ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు ఆధ్వర్యంలో. స్వామి వారికి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. తమ ఇంటి వేమూరి వారి వంశ కుల దైవం అయిన. శ్రీ రామానుజాచార్యుల స్వామి వారి విగ్రహానికి నిత్యం పూజలు నిర్వహించడం. అలాగే వారి. 1009 వ జయంతి సందర్భంగా వారికి. పూజలు అభిషేకాలు నిర్వహించే. అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని. అలాగే. రామానుజాచార్యుల స్వామి వారు వేదానికి సరైన అర్థం చెప్పి. విశిష్టద్వైత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహానీయుడని గొప్ప వైష్ణవ తత్వవేత్త సంఘసంస్కర్త అని ఆయన భక్తి మార్గం కుల రహిత సమాజం మరియు ఈశ్వర ప్రవర్తి కోసం జీవితాంతం కృషి చేశారని సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అమోఘమని కర్తవ్య దీక్ష లో ఆయన అనుసరించిన పద్ధతి. నేటి సమాజానికి యువతకు. ఆదర్శమని ప్రతి ఒక్కరు. రామానుజాచార్యుల సిద్ధాంతాలను పాటించాలని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు. శ్రీ ముడుంబై. లవకుశ చార్యులు. వీరబోయిన వినోద్. బారి లక్ష్మయ్య వీరబోయిన వెంకన్న గంగూరి సంతోష్ కుమార్. కనపర్తి శ్రీనివాసరావు. తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు

## ఆర్టీసీ సమ్మెతో కాగజ్‌నగర్ బస్టాండ్ నిర్మానుష్యం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22 : కాగజ్‌నగర్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావంతో కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ బుధవారం వెలవెలబోయింది. నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్‌లో బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో జనసంచారం తగ్గి బోసిపోయిన దృశ్యాలు కనిపించాయి.ఉదయం నుంచి ఒక్క బస్సు కూడా రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదే అవకాశంగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రయాణికులను దోచుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## వేతనాల పెంపు కోసం కార్మికుల ధర్నా



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22: కాగజ్నగర్ ట్రాక్టర్ డ్రైవర్లు, కూలీల దినసరి వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ కాగజ్‌నగర్‌లో కార్మిక శాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత వేతనాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్మిక శాఖ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవీకేఎస్ జిల్లా కన్వీనర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.

## ట్రేడ్ యూనియన్ ఎన్నికల కోసం కోనప్పను కలిసిన కార్మిక సంఘాల జేఏసీ



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22: కాగజ్నగర్ సిర్పూర్ పేపర్ మిల్లులో తక్షణమే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని, 10 మెన్ కమిటీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పేపర్ మిల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఇప్పటికే యాజమాన్యానికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలకు మద్దతు ఇవ్వాలని కోనప్పను కోరారు.దీనిపై మాజీ ఎమ్మెల్యే కోనప్ప సానుకూలంగా స్పందిస్తూ, తాను ఎప్పుడూ కార్మికుల పక్షాన ఉంటానని, జేఏసీకి పూర్తి మద్దతు ఇస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా ఒప్పందాలు కార్మిక ఎన్నికల ద్వారానే జరిగేలా తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

## సమ్మె మధ్య ప్రత్యామ్నాయ చర్యలు: తాత్కాలిక సిబ్బందితో బస్సుల పునరుద్ధరణకు శ్రీకారం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22 : ఆసిఫాబాద్ ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు ఆసిఫాబాద్ బస్ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం డిపోలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులను తాత్కాలిక కండక్టర్లుగా ఎంపిక చేసి, వారికి తక్షణ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. అనుభవజ్ఞులైన డ్రైవర్ల సహకారంతో పరిమిత స్థాయిలో బస్సు సర్వీసులను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోలీసు బందోబస్తు నడుమ సర్వీసులను తిరిగి ప్రారంభించి, ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులు సహకరించాలని కూడా కోరారు.

## కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు



చిలుకూరు :-ఏప్రిల్ 22(మీడియా టుడే )

ఈనెల 24,25 తేదీల్లో చిలుకూరు మండల కేంద్రంలో కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఆన్లైన్ గేమ్ లకి ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడకుండా మానసికంగా శారీరకద్రుడంగా ఉండటం కొరకు కత్రం ఫౌండేషన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తుంది ఇది కబడ్డీ పోటీలు కొరకు చిలుకూరు మండలం ఈరోజు కరపత్రం విడుదల చేయడం జరిగింది ఇటి క్రీడలను మండలంలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొనాలి కత్రం ఫౌండేషన్ చైర్మన్,అధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు తెలియపరిచారు

# సగర భగీరథ జయంతి ఉత్సవాలు

### సగర భగీరథ ఉత్సవాలకు ఎమ్మెల్యే కూనమనేనికి ఆహ్వానం

### 23 మహా అన్న ప్రసాద కార్యక్రమం



కొత్తగూడెం : ఏప్రిల్ 22 (మీడియా టుడే)

సగర భగీరథ ఉత్సవాలు కొత్తగూడెం స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రేపు అనగా 23 తారీకున సగర భగీరథ మహా అన్నదాన కార్యక్రమం కార్యదక్షత, కఠోరదీక్ష సడలని ఆత్మ విశ్వాసం, సాధించేదాకా చేసే అలుపెరుగని పోరాటం ఆ మహనీయునికి పెట్టని ఆభరణాలు. నాటి కృతయుగం నుండి నేటి కలియుగం వరకు కార్యసాధకుడిగా చరిత్ర పుటల్లో వాసికెక్కి, ఎందరికో ప్రతిరూపంగా నిలిచిన శ్రీశ్రీశ్రీ సగర భగీరథ మహర్షి యావత్తు సగర జాతికి కుల గురువు కావడం, ప్రతి ఏటా ఆ మహనీయుని జయంతిని ఘనంగా జరుపుకొని మనసారా స్మరించుకోవడం సగర వంశీయులుగా మన కర్తవ్యం. షట్ చక్రవర్తుల్లో ఒకరైన సగర చక్రవర్తి వంశానికి చెందిన మన సగర భగీరథుడు పూర్వీకుల (తాతల) పునర్జీవితానికై కఠోర యజ్ఞతపస్సును చేశారు. ఓ ముని శాపం కారణంగా గుట్టలుగా పడి ఉన్న మన పూర్వీకుల పార్థివదేహ భస్మీపతలం పై ఆ పరమ శివుడి జటాజూటం నుండి వెలువడే గంగను పారిస్తే శాప విముక్తి గావిస్తారని తెలిసి ఆ నీలకంఠుడి కోసం ఒంటి కాలుపై నిల్చొని కఠోర తపస్సు చేసి చివరికి పరమ శివుణ్ణి మెప్పించి దివి నుండి భువికి గంగమ్మను తీసుకువచ్చి 60 వేల మంది సగరులను విముక్తుల్ని చేసి కొత్త జీవితాన్ని అందించిన ధీరోదాత్తుడు సగర భగీరథ మహర్షి, సర్వ జీవులకు ప్రాణాధారమైన గంగమ్మను అందించిన మహర్షి జయంతి యావత్తు జాతి స్మరించుకునే విధంగా, అత్యంత ఘనంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మన రాష్ట్ర సంఘం కృషి ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో మనం భాగస్వాములమై మన జాతి మరింత వెలుగులోకి రావడం కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఇట్లు కొత్తగూడెం పట్టణ కమిటీ సభ్యులు

## కోదాడ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల బైఠాయింపు



కోదాడ, ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:

రాష్ట్రవ్యాప్త ఆర్టీసీ జేఏసీ పిలుపులో భాగంగా కోదాడ డిపో ఎదుట డ్రైవర్లు, కండక్టర్లు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. బుధవారం ఉదయం డిపో గేటు వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, కార్మికుల పొట్ట కొట్టవద్దని డిమాండ్ చేశారు. పోలీసులు చేరుకుని ఆందోళనకారులను అడ్డుకున్నారు. డిపో ఎదుట ధర్నా చేయడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని, తక్షణమే అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు సిబ్బందికి స్పష్టం చేయడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది.డిపో వద్ద నిరసన తెలపడానికి అనుమతి లేదని, తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు. బస్సులు డిపోకే పరిమితం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం



నడిగూడెం, ఏప్రిల్ 22 (మీడియా టుడే):

మండల పరిధిలోని రత్నవరంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దరిత్రి దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రోజు రోజుకు రసాయనాలతో వ్యవసాయం చేస్తుంటే నేల సారం తగ్గుతుందన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే నేల తల్లి ఆరోగ్యం ముఖ్యమన్నారు. పశు, పక్ష్యాదులను కూడా సంరక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ రామిని విజయ్వర్ధన్ రెడ్డి, ప్రకృతి సాగు రైతు కన్నెబోయిన రామారావు, రైతులు సంజీవరెడ్డి, రామిని భూపాల్ రెడ్డి, పగడాల చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోమగాని రవి, రామకృష్ణ రెడ్డి, కాంపాటి ఉపేందర్, కలకొండ గురవయ్య, శోభమ్మ పాల్గొన్నారు.

## ధరిత్రి దినోత్సవం

### భూమిని ప్రేమిద్దాం - ప్రకృతిని సంరక్షిద్దాం

### మన భవిష్యత్తును కాపాడుకుందాం.

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:

ప్రకృతిని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ, జీవరాశి మనుగడకు ఆధారమైన మన పుడిమిని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతో ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు "ధరిత్రి దినోత్సవం" సందర్భంగా ఒక సందేశంలో పేర్కొన్నారు. కాలుష్యరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణకు కట్టుబడి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. 2034 నాటికి హైదరాబాద్‌ను నెట్ జీరో సిటీగా మార్చాలని లక్ష్యంగా నిర్దేశించిందని గుర్తుచేశారు.కాలుష్య కారక పరిశ్రమలను కోర్ అర్బన్ రీజియన్ బయటి ప్రాంతాలకు తరలించడం, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం, గ్రీన్ ఎనర్జీ వినియోగం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించడం, హరిత వనాల పెంపు, చెరువుల పరిరక్షణ, మూసీ నది పునరుద్ధరణ, రవాణా వ్యవస్థలను పర్యావరణహితంగా మార్చడం వంటి అనేక చర్యలు చేపట్టినట్టు వివరించారు.పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత కోసం తెలంగాణలో ఏర్పాటు చేసిన మూడు జోన్లలో గ్రీన్ స్ట్రాటజీని అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి



మునగాల ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:

మునగాల మండల కేంద్రం మహానీయుడు అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాలని గ్రామస్తులు తెలిపారు. మునగాల మండలం సీతానగరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలన చేశారు. గ్రామంలో ఉన్న యువత ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని రచించి హక్కుల్ని కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని గ్రామస్తులు తెలిపారు. అంబేద్కర్ ఒక కులాన్ని ఒక మతాన్ని ఉద్దేశించి రాజ్యాంగ రాయలేదని ప్రజలందరి హక్కుల కోసం రాజ్యాంగ రచించారని అలాంటి మహనీయులను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లు ప్రసాద్ రావు, కొల్లు నాగేశ్వరరావు, లెక్కల సుధాకర్, పల్లపు శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు పడిశాల నాగరాజు, పుల్లూరి సింహాద్రి , పుల్లూరి శివాజీ, వార్డు మెంబర్ ఉపేందర్, సూరేపల్లి శ్రీకాంత్ , పి.ఉపేందర్, వీరయ్య, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పెట్ జిల్లా కోస్గి డిపోలో భారీగా నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు



మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నారాయణ పెట్ జిల్లాలోని కోస్గి డిపో కార్మికులు నేడు సమ్మె బాట పట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా డిపోకు చెందిన బస్సులు డిపోకే పరిమితమయ్యాయి, దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా డిపో ఎదుట కార్మికులు భారీ నిరసన చేపట్టారు. టిఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సింలు, ఎర్ర కిష్టప్ప, బిజ్జ నరసింహులు, కోనేరు సాయప్ప, ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికులకు రావలసిన రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఆర్టీసీలో కార్మిక యూనియన్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిస్తూ తగిన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని కార్మిక నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు, టి.ఆర్.కె. రెడ్డి వెల్ఫేర్ మెంబర్ వెంకటేష్, రాములు, నరసింహులు, పి ఎస్ రెడ్డి, యాదయ్య, వెంకటయ్య గౌడ్, బాల్రాజ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి

### కుటుంబ కలహాలే కారణమా..? పోలీసుల దర్యాప్తు ప్రారంభం



**నారాయణఖేడ్:** మనూరు మండలం రానాపూర్ గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద పరిస్థితుల్లో వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన అంబవ్వ (42) మృతురాలిగా గుర్తించారు.స్థానికుల కథనం ప్రకారం, కుటుంబ కలహాల నేపథ్యంలో అంబవ్వ ఈ దుస్థితికి గురై ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నవెదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

## ధరిత్రి దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు



**చిలుకూరు :-ఏప్రిల్ 22( మీడియా టుడే )**

ధరిత్రి దినోత్సవ సందర్భంగా భూమాతను కాపాడుకుందాం రండి అంటూ పిలుపునిచ్చిన టువంటి చిలుకూరు మండల ఎంపీడీవో మరియు ఎమ్మార్వో, కార్యదర్శులు ,ఇతర ఉద్యోగస్తులు భూమి మరియు మొక్కల యొక్క ప్రాముఖ్యతను మండల కేంద్రంగా తెలియపరచడం జరిగింది మొక్కల్ని పెంచుకుందాం,చెట్లను రక్షించుకుందాం,కాలుష్యాన్ని నివారించ ుకున్నాందాం అనే తీమ్ తో అవగాహన కల్పించారు మొక్కలు పెంచడం ద్వారా రేడియేషన్ తగ్గించవచ్చు కనుమరుగవుతున్న జీవకోటిని కాపాడుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం కోట్లాది జీవులకు జీవనాలధారమైన నీటిని మొక్కలు పెంచి వర్షాల ద్వారా నీటిని ఒడిసి పట్టుకొని ప్రతి నీటి బొట్టు ను ప్రకృతి ద్వారా పొందాలని అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండల వీణా ముక్కపాటి. నరసింహారావు, రెమిడాల.ధ్రువ కుమార్ తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## ప్రధాన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం చిన్నంబావి మండల టిఆర్ఎస్ నాయకులు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 22**





చిన్నంబావి మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూర స్వామినాథ్ ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జయ గౌడ్ సంపంగి మద్దిలేటి సంకటి మద్దిలేటి ఉగ్ర నరసింహ మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య తో పాటు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పదవీ విరమణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. వీధి నిర్వహణలో భాగంగా అయ్యవారి పల్లి గ్రామంలో ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు. గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు. అన్నారు. అంకితభావంతో పనిచేసిన బచ్చలకూర స్వామినాథ్ ని ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయ గౌడు తగరం బాలకిష్టి గోపాల్. జయ రాములు. నాగరాజు విష్ణు. పాండు.అపోలో కృష్ణ .శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 22:**

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తోందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుదవారం రోజు మండల కేంద్రశీలో సీజనల్ వ్యాధులు, అంటూ వ్యాధులు , దోమల్ నివారణ కోసం ఏసిఎం స్ప్రే ను అందరి ఇండ్లలో కొట్టించే కార్యక్రమాన్ని స్తానిక వైద్య సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దోమల వల్ల అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కోవడం జరుగుతుందని దీనిని నివారణ కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఉసర్పంచ్ మొహమ్మద్ షన్న, ఏఎన్ఎం సైదమ్మ , ఆశలు యాకమ్మ, ధన లక్ష్మీ, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి:ఎంఈఓ యస్. జయరాములు

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 22 చిన్నంబావి**



వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూర స్వామినాధ్ పదవీ విరమణ అభినందన సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెబ్బేరు ఎంఈఓ ఎస్ జయరాములు,ఎంఈఓ హనుమంతు నరసింహారావు జిహెచ్ఎం కాంప్లెక్స్ జెడ్ పి హెచ్ ఎస్ గుమ్మడం రమేష్ బాబు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ కురుమూర్తి సాగర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సరస్వతి దేవి పూజ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఎంఈఓలు అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి మాట్లాడుతూ.. విద్యారంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడిగా ఆయన అందరి గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా తన అపార అనుభవాన్ని సమాజ హితం కోసం వినియోగించాలని సూచిస్తూ, ఆయన శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభిమానులు రాజకీయ నాయకులు చిన్నంబావి మండలం టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుడు జీవన్‌కు ఆర్థిక సాయం అందజేత



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 22 :**

పటాన్ చెరు చెందిన భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు కాలు విరిగి, చికిత్స పొందుతున్న జీవన్ కు పటాన్ చెరు భావన నిర్మాణ కార్మిక సంఘం కుటుంబాన్ని ఆదుకునేందుకు సంఘం తరపున రూ. 20,000 వేలు,100కిలోల బియ్యం అందజేశారు. వారితో పాటు పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బాధితుడు జీవన్ కు ఆర్థిక సాయం చేశారు. అనంతరం మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు జీవన్ ప్రమాదవశాత్తు బిల్డింగు పైనుంచి పడి కాలు విరగడం బాధాకరమన్నారు. భావన నిర్మాణ కార్మిక సంఘం పెద్ద మనసుతో ఆపద సమయంలో ఆదుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుల మంచి మనసును అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ , బి ఎస్ ఆర్ శంకర్ , రవీంద్ర చారి , కార్ రాజు, అజ్మత్ అజ్జు , అఫ్జల్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు , అధ్యక్షులు టీ రమేష్ ,ఉపాధ్యక్షులు టీ మల్లికార్జున జనరల్ సెక్రటరీ + రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రమాదవశాత్తు కిందపడి గాయాలైన భాస్కర్ రెడ్డి ని పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ వారితో పాటు ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, బి ఎస్ ఆర్ శంకర్ పాల్గొన్నారు.

## పోడు రైతులపై అటవీ అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలని

# బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

**చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.**

**అవసరమైతే ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మానవ హక్కుల కమిషన్‌లను కలుస్తామని హెచ్చరించారు.**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22**

హైదరాబాద్ తెలంగాణ భవనా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన పదేళ్ల పాలనలో అటవీ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని 2023లో సుమారు 4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చారని తెలిపారు. దాదాపు 1.5 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని, రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా వారికి సహాయం అందించారని పేర్కొన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పోడు రైతులను నిరాశ్రయులను చేస్తోందని ఆరోపించారు. మన్ననూర్ నుండి ఆసిఫాబాద్ వరకు అటవీ ప్రాంత ప్రజలను బలవంతంగా బయటకు పంపిస్తున్నారని విమర్శించారు.అటవీ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకోవడానికి, పాఠశాలలు ఏర్పాటు చేసుకోవడానికి కూడా అనుమతించడంలేదని, పెంచికల్ పేట మండలం గుండెపల్లిలో టాయిలెట్లు కట్టినా కూల్చివేస్తున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన పోడు పట్టా భూములను సాగు చేస్తే వాహనాలను సీజ్ చేస్తున్నారని, అటవీ అధికారులను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు.అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం గిరిజనులు, గిరిజనేతరులకు భూమిపై హక్కులు ఉన్నప్పటికీ, అధికారులు వాటిని అమలు చేయడంలేదని విమర్శించారు. అటవీ ప్రాంత ప్రజలపై వివక్ష చూపుతూ జీవించే హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు.గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కూడా అటవీ శాఖ అడ్డంకులు సృష్టిస్తోందని



అన్నారు.సిర్పూర్ నియోజకవర్గంలోని అటవీ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం మహారాష్ట్రకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతులు అధికారులు చుట్టూ తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు.టైగర్ రిజర్వ్ జీవో నంబర్ 49 ప్రజా వ్యతిరేకమని, ఆదివాసి సంఘాల పోరాటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినప్పటికీ మళ్లీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.కేసిఆర్ హరితహారం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటారని గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పర్యావరణం, ప్రజల జీవన హక్కులను పట్టించుకోవడంలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, నోటిఫైడ్ ఏరియాలో వందల ఏళ్లుగా నివసిస్తున్న గిరిజనేతరులకు కూడా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఢిల్లీ వెళ్లి జాతీయ కమిషన్‌లను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# నర్సంపేటలో సొంతింటి కల సాకారం

**లబ్ధిదారుల్లో ఆనందం - ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం**

**- నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ - ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22, మీడియా టుడే.**

నర్సంపేట,పట్టణం లో పేదల సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పేర్కొన్నారు. బుధవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నివసించే ఆకుతోట కళావతి గారికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో లబ్ధిదారుకు ఈ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబానికి చైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజాపాలనలో భాగంగా అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి విడతల వారీగా ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు .ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికార్యక్రమాలు కొనసాగుతున్నాయనితెలిపారు.అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, మున్సిపల్ చైర్‌పర్సన్‌ను శాలువాతో సత్కరించారు. తమ సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, యువ నాయకులు మెర్గు కిరణ్, ఉప్పల శాలూమ్, దేవోజు హేమంత్, మైదం రాకేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెతో అస్తవ్యస్తమైన రవాణా

**ప్రజలపై పెరిగిన భారం - ప్రైవేట్ వాహనాల దోపిడీపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న**




**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 22, మీడియా టుడే.**

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె ప్రభావంతో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న విమర్శించారు. ప్రభుత్వ రవాణా సేవలు నిలిచిపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు తమ రోజువారీ పనులకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఆ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని జంపన్న ఆరోపించారు. రవాణా సౌకర్యం లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఈ పరిస్థితిని కొంతమంది వాహనదారులు అవకాశంగా తీసుకుని అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.హనుమకొండ--ములుగు మార్గంలో సుమారు రూ.150, ఏటూనాగారం వరకు రూ.300, మంగపేట వరకు రూ.400 వరకు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని అన్నారు.ప్రస్తుతం రవాణా లేకపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారని, అత్యవసర అవసరాలకైనా బయటకు వెళ్లడం కష్టంగా మారిందని జంపన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఆర్టీసీ సమ్మెను పరిష్కరించాలని, రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసే విధానం కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశముందని హెచ్చరిస్తూ, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మనాలి ఎన్.సి.సి క్యాంప్ కి ఎంపికైన దరిపల్లి విద్యార్థి ఘనంగా వీడ్కోలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ) కళాశాలలో ఎన్.సి.సి విభాగానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి వరుణ్ త్రిలోక్ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంప్ (మనాలి) కు ఎంపిక కావడంతో కళాశాల యాజమాన్యం మరియు ఎన్.సి.సి అధ్యాపకులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ 10 రోజుల పాటు జరిగే ట్రైనింగ్ కోసం 11(టి) బెటాలియన్ ఖమ్మం నుంచి సెలెక్ట్ అయిన ఐదుగురిలో ఒకరు దరిపల్లి విద్యార్థి కావటం కళాశాలకి గర్వ కారణం అని, తమ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్.సి.సి క్యాంపులు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఎన్.సి.సి కేర్ టేకర్ మరియు ఏవో చిరంజీవి, వివిధ విభాగాల అధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, సద్దాఫ్, శ్రీను, రవి కుమార్, శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మి, రేహమతి, రామయ్య, కళాశాల మరియు ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వరుణ్ త్రిలోక్ విద్యార్థి నీ ఘనంగా సెండాఫ్ చేశారు.

## హిందు సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 22:**
రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో బుధవారం హిందు సంఘాల ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఉపసర్పంచ్ తునికి రంజిత్, హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు అల్లకొండ చంద్రశేఖర్, నాయకులు భోగ మల్లయ్య, చింతలపల్లి గంగారెడ్డి, గుగ్గిల రాము, డాక్టర్ గంగాధర్, బత్తిని రాజేశం, గణవేణి అశోక్, పుల్ల కిషన్, అంతడుపుల గంగారం, మాదరమేష్, తునికి నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

**క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్**

**వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 22**
కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అటవీ శాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో ఆటో దొంగలించిన యువకుడు అరెస్ట్

**అమీన్ పూర్ ప్రతినిధి మీడియా టుడే, ఏప్రిల్ 22**



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో నెంబర్ ప్లేట్ లేని ఆటోను పోలీసులు గుర్తించారు. పోలీసులను చూసి ఆటో నడిపిన యువకుడు పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసులు వెంబడించి అతని పట్టుకుని వివరాలు రాబట్టారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన హిమాన్షు యాదవ్ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో నివాసం ఉంటున్నట్టు తెలిపారు. ఈనెల 21వ తేదీన అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఓ ఇంటి వద్ద నిలిపి ఉన్న బజాజ్ సిఎన్జి ఆటోను దొంగలించినట్టు తెలిపారు. ఇస్నాపూర్ లోని ఇంటి వద్ద రాత్రి ఆటోను పెట్టుకున్నాడని తెలిపారు. నెంబర్ ప్లేట్ తీసేసి అమ్మకానికి వెళ్తుండగా, 22వ తేదీన ఇస్తారు పేట చౌరస్తాలో వాహన తనిఖీల్లో దొంగలించిన ఆటో (టీజీ 34 టి 4937), యువకుడు పట్టుబడ్డారు అని తెలిపారు. పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో ఐదు దొంగతనం కేసులు ఉన్నట్లు అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, క్రైమ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణలు తెలిపారు. ఈ మేరకు నిందితుడు హిమాన్షును రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఆటోలో అమీన్ పూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పార్టీల జండాలతో అంబేద్కర్‌ను అవమానిస్తారా

**తీరు మార్చుకొని మహాను భావులు - వెంటనే తొలగించాలని మేయర్ కు వినతి**





**కొత్తగూడెం : ఏప్రిల్ 22
( మీడియా టుడే)**
పట్టణం పోస్ట్ ఆఫీస్ సెంటర్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ రాజకీయ పార్టీ జెండాలను ఏర్పాటు చేయడాన్ని దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు ,ఏర్పాటుచేసిన జెండాలను వెంటనే తొలగించాలని కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ కు దళిత సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు, గత అనేక కాలంగా ఈవిధానం కొనసాగుతున్నదని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించి సమస్త వ్యవస్థలకి తను రాసిన రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పిస్తున్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఏ రాజకీయ పార్టీ జెండాలు ఏర్పాటు చేయరాదని, అలా ఏర్పాటు చేస్తే ఆయనను అవ మానించడమేనని, ఇప్పుడు ఏర్పాటు చేసిన వాటిని వెంటనే తొలగించాలని, రాబోవు కాలంలో కూడా ఏర్పాటు చేయకుండా కార్పొరేషన్ వారు ప్రత్యేక నిబంధనలు విధించాలని, వాటిని ఉల్లంఘిస్తే అధిక మొత్తంలో జరిమానా విధించే విధంగా చర్యలు చేపట్టాలని, అంబేద్కర్ విగ్రహం చుట్టూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, సానుకూలంగా స్పందించిన మేయర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే నేను మేయర్ అయ్యానని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చదలవాడ సూరి, మహిళా సమైక్య నాయకురాలు కరీష రత్నకుమారి, మాదిగ ఐక్యవేదిక నాయకులు వేల్పుల భాస్కర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మోదుగు జోగారావు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు, కార్పొరేటర్ సాగర్, దళిత సంగం జిల్లా నాయకులు చెనగా లక్ష్మణ్, మాదిగ యువజన నాయకులు మొగిలి పాక మురళి, కుమార్ తదితరులు

## ఆర్టీసీ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:**



ప్రజా సంక్షేమం, సంస్థ రక్షణ దృష్ట్యా కొనసాగుతున్న సమ్మెను తక్షణమే విరమించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామీణ పేదలకు ఆర్టీసీ ఒక జీవనాధా రంగా ఉంది. ఇది ప్రతిరోజూ దాదాపు 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. వీరిలో ఉపాధి, విద్య, ఆరోగ్య సంరక్షణ అవసరాల కోసం సుమారు 40 లక్షల మంది మహిళలు కూడా ఉన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూల వైఖరిని ప్రదర్శించిందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన 32 సమస్యలలో, 29 సమస్యలపై ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది. మిగిలిన మూడు సాంకేతిక సమస్యలపై చర్చలు కొనసాగుతున్నాయి. సుదీర్ఘ చర్చలు జరిగినప్పటికీ, సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీతో చర్చల నుంచి ఉద్యోగుల ప్రతినిధులు వాకౌట్ చేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్యకలాపాలను అస్థిరపరిచేందుకు జరుగుతున్న పెద్ద కుట్రలో ఇది ఒక భాగమని ఆయన అభివర్ణించారు. ఆర్టీసీకి నెలకు ?300--?400 కోట్ల ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను పునరుద్ఘాటించింది మరియు ఇప్పటికే అనేక సంక్షేమ చర్యలను చేపట్టింది, వాటిలో: 2013 బాండ్ల ద్వారా ?280 కోట్లు విడుదల 1,134 కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడం. కార్మిక దోపిడీ పట్ల ప్రభుత్వానికి ఆసక్తి లేదని, డిపోల వారీగా పని పరిస్థితులను సమీక్షించడంతో సహా పనిభారం ఒత్తిళ్లను తగ్గించడానికి చురుకుగా కృషి చేస్తోందని మంత్రి నొక్కి చెప్పారు. విలీనం, యూనియన్ గుర్తింపు, మరియు పీఆర్సీ సవరణ వంటి కీలక డిమాండ్లు చురుకైన పరిశీలనలో ఉన్నాయని, మిగిలిన సమస్యలపై సీనియర్ అధికారులతో కూడిన కమిటీ సిఫార్సులను సమర్పిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వ చొరవతో 2,800 బస్సుల కొనుగోలు, ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశంతో సహా ఆర్టీసీ గణనీయమైన సంస్కరణలను చేపట్టిందని మంత్రి హైలైట్ చేశారు. ఈవీ బస్సుల ప్రవేశం వల్ల ఏ ఉద్యోగి కూడా తమ ఉద్యోగాన్ని కోల్పోరని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులను ఆర్టీసీ కుటుంబ సభ్యులుగా భావిస్తూ, ప్రజా సేవలకు అంతరాయం కలిగించకుండా ప్రజాస్వామ్యయుత మార్గాల ద్వారా నిరసన తెలియజేయాలని మంత్రి కోరారు. కొనసాగుతున్న సమ్మె వల్ల ప్రయాణికులకు, ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులైన మహిళలకు అసౌకర్యం కలుగుతోందని ఆయన నొక్కి చెప్పారు. సమ్మె సమయంలో ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి హైదరాబాద్‌లో ఎంఎంటిఎస్ మరియు మెట్రో సర్వీసుల ఫ్రీక్వెన్సీని పెంచాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, జీతాలు సకాలంలో చెల్లిస్తున్నామని, బకాయి ఉన్న మొత్తాలను క్లియర్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఉద్యోగుల నిజమైన ఆందోళనలన్నింటినీ చర్చల ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, బేషరతుగా విధులకు తిరిగి రావాలని ఆయన కోరారు. ఆర్టీసీ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు; అది పేదలకు అందుబాటు ధరలో ప్రజా రవాణాకు వెన్నెముక. దాని పరిరక్షణ అందరి ఉమ్మడి బాధ్యత అని మంత్రి అన్నారు.

# నిత్యం తాగునీరు సరఫరా చేయాలి

**ఈ వేసవిలో ఎక్కడా ఇబ్బంది రానీయవద్దు**

**తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నీటి పారుదల శాఖ అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఐడీఓసీలో సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : ఏప్రిల్ 22**
జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అన్ని గ్రామాల్లో తాగునీరు నిత్యం సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో జిల్లాలో తాగునీరు సరఫరాపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ పబ్లిక్ హెల్త్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీలు, అన్ని మండలాల వారీగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా లక్ష్యం.. ఎంత సరఫరా అవుతుంది.. స్థానికంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, మిషన్ భగీరథ ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీరు సరఫరా కోసం ఇంకా ఏమి కావాలో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీరు సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రానున్న 45 రోజులు చాలా కీలకమని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా లక్ష్యం మేరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, విలీన ప్రాంతాలు, అన్ని మండలాల్లోని గ్రామాలు, చివరి ప్రాంతాలకు నీరు సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. నీటి టాంక్ లు, పైప్ లైన్లలో లీకేజీ లేకుండా చూడాలని, ఇన్ టెక్ వెల్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లలో మోటార్లు ఎప్పుడూ నడిచేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్ లో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు వస్తే స్థానికంగా ఉన్న వనరులను వినియోగించాలని తెలిపారు. నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి టాంక్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. అమృత్ పథకం కింద జిల్లాలో మొదలు పెట్టిన ఓ హెచ్ ఎస్ ఆర్ ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. గడువులోగా పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికార యంత్రం దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ అమరేందర్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా యువజన క్రీడల కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణ కోసం కోచ్ ల నుండి ధరకాస్తుల స్వీకరణ.

**జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22**
:వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఆదేశాను సారం జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్ ల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తముగా (10) కేంద్రాలలో ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వ తేదీ 2026 వరకు వివిధ క్రీడా అంశాలలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సాహక కోచ్ లు తమ పూర్తి వివరములతో 23 ఏప్రిల్ 2026



సాయంత్రము 4 గంటల లోపు జిల్లా యువజన క్రీడలశాఖఅధికారి కార్యాలయము ,జయశంకర్ భూపాలపల్లి వారి కార్యాలయము, రూమ్ న. ఖీ-25/ూ, ఐడిఓసి భూపాలపల్లి నందు వారి ధరఖాస్తులు సమర్పించవలెను. 14 సంవత్సరముల లోపు వయసు కలిగిన బాలబాలికలు ఈ శిక్షణ శిబిరములో పాల్గొనుటకు అర్హులు. అందుకు గాను ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయమ విద్య ఉపాధ్యాయులు సీనియర్ క్రీడా కారులు, జాతీయ స్తాయి క్రీడాకారులు, ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించవచ్చును. ఇందుకు గాను ప్రతి కోచ్ కి రూపాయలు 5,000/- గౌరవ వేతనంగా ఇవ్వబడును. ఇతర వివరాలకు సెల్ న.9618011096, 8125113132 లను సంప్రదించగలరు.

# వేసవి సెలవులు ఆనంద యాత్రలతో పాటు భద్రతా జాగ్రత్తలు తప్పనిసరి

## - చోరీలు, నీటి ప్రమాదాలపై ఎస్పీ టి శ్రీనివాసరావు హెచ్చరిక



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 22**

వేసవి సెలవులు మొదలయ్యాయి అంటే కుటుంబాలందరికీ ప్రయాణాల సందడి మొదలవుతుంది .ఊరికి వెళ్లడం, విహార యాత్రలు చేయడం, బంధువులతో కలసి సమయం గడపడం ఇవి అన్నీ ఆనందా న్నిస్తాయి. అయితే ఈ సంతోష సమయంలోనే అప్రమత్తతను కోల్పోతే చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టాలకు దారితీయొచ్చని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా ఇళ్లు రోజులు పాటు మూసివేసి ఉంటాయి. ఇదే సమయాన్ని దొంగలు లక్ష్యంగా చేసుకునే అవకాశముందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం మంచిదని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని మొబైల్ ఫోన్లతో అనుసంధానం చేసుకుంటే ఎక్కడ ఉన్నా ఇంటి పరిస్థితిని గమనిం చవచ్చు.అలాగే, నమ్మకమైన పొరుగువారు లేదా బంధువులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం ద్వారా ఇంటిపై కొంతమేర పర్యవేక్షణ కొనసాగుతుంది. ఇంటి వద్ద పోస్టులు లేదా పార్శిల్స్ పేరుకుపోవడం కూడా అనుమానాలకు దారితీస్తుంది కాబట్టి ముందుగానే వాటి కోసం ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయంలో ఇంటి బయట లైట్లు వెలిగేలా ఆటోమేటిక్ టైమర్లు అమర్చడం వల్ల ఇంట్లో ఎవరైనా ఉన్నట్టుగా భావించేందుకు సహాయపడుతుంది.ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించినా, అపరిచిత వాహనాలు ఇంటి చుట్టూ తిరిగినా వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజల సహకారం ఉంటేనే చోరీలను సమర్థవంతంగా అరికట్టగలమని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇక వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు పిల్లల భద్రత కూడా కీలక అంశంగా మారింది. సరదాగా చెరువులు, కుంటలు, కాలువల్లో ఈతకు వెళ్లే పిల్లలు తెలియని లోతులు, మట్టి జారుడు ప్రాంతాలు, నీటి ప్రవాహం వంటి కారణాల వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు .పిల్లలను ఒంటరిగా నీటి వనరుల వద్దకు పంపకూడదని, ఎల్లప్పుడూ పెద్దల పర్యవేక్షణలోనే ఉండేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే వారికి ఈతపై సరైన శిక్షణ ఇవ్వడం, ప్రమాదాలపై అవగాహన కల్పించడం కూడా ఎంతో ముఖ్యం.మొత్తంగా చూస్తే, వేసవి సెలవులు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం కూడా. పోలీసులు తమ వంతు బాధ్యతగా అప్రమత్తంగా ఉన్నప్పటికీ, ప్రజలు కూడా చైతన్యంతో వ్యవహరిస్తేనే చోరీలు, ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చు. చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్ద నష్టాలను తప్పించుకోవచ్చు అదే నిజమైన భద్రత.

# జస్టిస్ పిసీ ఘోష్ కమిషన్ పై హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచింది

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు హైకోర్టు తీర్పే సరైన సమాధానం**

**కమిషన్ పేరుతో కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టిన హైకోర్టు తీర్పు**

**రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు క్షమాపణలు చెప్పాలి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్**

**మునగాల, ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:**

తెలంగాణ రాష్ట్ర వరదప్రదాయిని గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుని నిర్మాణం చేసిన నాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావులపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో రకాల కుట్రలు కుతంత్రాలు చేస్తూ అవినీతి ఆరోపణలతో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ని నియమించి, కమిషన్ రిపోర్టు సహాయంతో సిబిఐ విచారణకు ఆదేశించి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావులను జైలుకు పంపాలన ఏకైక ఉద్దేశంతో తన అధికారాన్ని ఉపయోగించి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర కోణాన్ని నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు న్యాయపరంగా విచారించి పీసీ ఘోష్ కమిషన్ విచారణ నివేదిక ప్రాథమిక సూత్రాలను అనుసరించలేదని, ఈ కమిషన్ నివేదికతో నాటి ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవడం న్యాయ సూత్రాలకు విరుద్ధమని కావున తక్షణమే పిసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారాలతో ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని తద్వారా కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్వరరావు, మరియు ప్రభుత్వ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని హైకోర్టు తీర్పునివ్వడంతో కెసిఆర్, హరీష్ రావు పై గత రెండున్నరెండ్లుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపుతో చేస్తున్న కుట్ర కోణాన్ని న్యాయస్థానం పటాపంచలు చేసిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి హుందాగా పరిపాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వరద ప్రధాయినిగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అసత్య ఆరోపణలను వెనక్కు తీసుకొని తక్షణమే ప్రాజెక్టునందు ధ్వంసం అయిన రెండు పిల్లర్లకు మరమతులు నిర్వహించి రాష్ట్ర ప్రజలకు సాగునీళ్లు, తాగునీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు, తమపార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి




కేసీఆర్ పై, హరీష్ రావు పై కావాలని ప్రస్తుత ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్ని రకాలుగా దాడి చేసిన చివరికి న్యాయమే గెలిచిందన్నారు, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షల ఎకరాలకు సాగునీళ్లు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించిన కేసీఆర్ హరీష్ రావు అంకుటితో దీక్షతోనే దేశంలోనే వరి ధాన్యం పండించిన ప్రథమ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిన విషయాన్ని విస్మరించిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంతో పాటు న్యాయస్థానంలో కూడా ఎదురు దెబ్బ తప్ప లేదన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ హరీష్ రావు లు పడిన కష్టానికి మరియు ఓటుకు నోటు కేసు దొంగ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆరోపణలపై నేడున్యాయస్థానంలో కడిగిన ముత్యంలో కేసీఆర్, హరీష్ రావులు ప్రజాక్షేత్రంలో నిలవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు హరీష్ రావు లకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృషితో అదనంగా 5 వేల టన్నుల శనగల కొనుగోలు

**బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకుల విమర్శలపై తీవ్ర స్థాయి లో ధ్వజం**

**ప్రజాసేవలో ముందున్న మంత్రి జూపల్లిపై విమర్శలు చేస్తే సహించం**

**- ఖబర్దార్! మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్**


**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి: ఏప్రిల్ 22**

చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కొనుగోళ్లకు సంబంధించిన కీలక విషయాలతో పాటు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలకు తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.సమావేశంలోని ముఖ్యాంశాలు:శనగలకొనుగోలు:చిన్నంబావి మండలంలో రైతులు సుమారు 3,288.33 ఎకరాలలో శనగ పంటను సాగు చేశారు. కొప్పునూరు సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 7,565 బస్తాల శనగలను కొనుగోలు చేయడం జరిగింది.మంత్రి జూపల్లి చొరవ: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో ప్రత్యేకంగా మాట్లాడి.. అదనంగా మరో 5 వేల టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి అనుమతులు తీసుకువచ్చారు. ఇందుకు రైతు పక్షాన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారుత్వరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం: మండలంలో రైతులు 1,761.36 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారు. శనగల కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే, చిన్నంబావిలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నాము అని అన్నారు.టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులకు బహిరంగ సవాల్: అభివృద్ధి, ప్రజాసేవనే తపస్సుగా భావిస్తూ..దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నికార్సైన నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనపై టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డగోలు విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాము.కొల్లాపూర్ తాలూకా చరిత్రలో మోసానికి సింబాలిక్ లీడర్ (బ్రాండ్ అంబాసిడర్) మీ లీడర్



హర్షవర్ధన్ రెడ్డి. అలాంటి నాయకుడికి వత్తాసు పలుకుతూ, చెక్కభజన చేస్తున్న స్థానిక చిన్నంబావి టీఆర్ఎస్ నాయకులకు మంత్రి జూపల్లిని విమర్శించే నైతిక హక్కు లేదు.వారు మంత్రి కాలి గోటి ధూళికి కూడా సరిపోరు.రాబోయే రోజుల్లో జూపల్లి నాయకత్వంలోనే విజయ బావుటా ఎగరేస్తాం..దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కోవాలని టీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతున్నాం.మీకు చేతనైంది కేవలం తిట్లు మాత్రమే. తిట్ల పోటీ పెట్టుకుందామంటే..నీళ్లు లేని బావి దగ్గరకు రండి తేల్చుకుందాం. అందులో ఎవరు ఓడిపోతే వాళ్ళు ఆ బావిలో దూకి చావాలి, అందుకు మీరు సిద్ధమేనా? అని స్థానిక నాయకులు ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీను, పెద్ద దగడ ఉడతల భాస్కర్, మండల కార్యదర్శి అలిపిరి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ. మండల కార్యదర్శి కురుమయ్య, వాల్మీకి తాలూకు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు అధ్యక్షుడు రాజకుమార్ నాయుడు, వెంకటేశ్వరరావు,బిచ్చన్న , పెద్ద దగడ సర్పంచ్ భాస్కర్ యాదవ్,అమ్మాయి పల్లి సర్పంచ్ కవితా ప్రభంజనం గౌడ్ , యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విభీషణ్ యాదవ్ ,మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా పదోన్నతి



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IPS - Empanelment and promotion of 1995 and 1996 batch Indian Police Service Officers of Telangana Cadre for promotion to Above Super Time Scale (ii) in the rank of Director General of Police – Orders – Issued.

GENERAL ADMINISTRATION (SPL.B) DEPARTMENT

G.O.Rt.No.509 — Dated: 22.04.2026, Read the following:-

1. From the Director General of Police, Telangana, Hyderabad Lr.Rc.No.516/G1/2024, dated. 17.10.2024.
2. From the Director General of Police, Telangana, Hyderabad Lr.Rc.No.449/G1/2025, dated. 30.08.2025.

***

ORDER:-

The following IPS Officers of 1995 & 1996 batch of Telangana Cadre are hereby empanelled for promotion to the Above Super Time Scale (ii) of IPS in the rank of Director General of Police, Level 16 in the Pay Matrix of IPS (Pay) Rules, 2016:-

1. Sri Veerisetty Venkata Srinivasa Rao, IPS (1995)
2. Ms. Swati Lakra, IPS (1995)
3. Sri Mahesh Muralidhar Bhagwat, IPS (1995)
4. Ms. Charu Sinha, IPS (1996)
5. Dr. Anil Kumar, IPS (1996)
6. Sri V.C. Sajjanar, IPS (1996)

2. Consequent on empanelment ordered in para (1) above, the above IPS officers are hereby promoted to the rank of Director General of Police (HAG+), Level 16 in the Pay Matrix of IPS (Pay) Rules, 2016 and on their promotion, they are continued in the same posts in-situ.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 22:**

తెలంగాణ ప్రభుత్వం 1995 ౚ 1996 బ్యాచ్‌లకు చెందిన సీనియర్ ఐపీఎస్‌జూ అధికారులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), లెవెల్ 16 (హెచ్ఏజీం) హోదాకు ఎంప్యానెల్ చేస్తూ, పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పదోన్నతి పొందిన అధికారులు:-వీరిశెట్టి వెంకట శ్రీనివాస రావు (1995)-స్వాతి లక్రా (1995)-మహేష్ మురళీధర్ భగవత్ (1995)-చారు సిన్హా (1996)-అనిల్ కుమార్ (1996)-వి.సి. సజ్జనార్ (1996)

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 22:**

రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవశీ సందర్భంగా బుధవారం ప్రజలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ వీధుల గుండా బైక్ లు వద్దు సైకిల్ ముద్దు అంటూ...ఇంధన పొదుపు గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణీ, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, కమారుద్దీన్, వేణుగోపాల్, రాజగోపాల్, సురేష్, పుష్పలత, భవాని, శైలజ, వంశీధర్ రావు, సాయము తదితరులు పాల్గొన్నారు.

**బడిబాట కార్యక్రమం**

మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీరాపూర్, ఒడ్డెలింగాపూర్, చింతలూరు, బోర్నపెల్లి, భూపతిపూర్ గ్రామాల్లోని విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణీ, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, పుష్పలత, భవాని, శైలజ, వంశీధర్ రావు, కోల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 22:**



రాయికల్ పట్టణానికి చెందిన ఆదేపు రాజమౌళిని అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా బుధవారం నియమించారు. రాజమౌళి పత్రిక విలేకరిగా, ప్రైవేట్ స్కూల్ వ్యవస్థాపకులుగా, మున్సిపల్ లో ఉద్యోగిగా సేవలందించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు, న్యాయ పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

# కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 22:**

రాయికల్ మున్సిపల్ కో ఆప్షన్ పదవులకు బుధవారం జరుగవలసిన ఎన్నిక వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ద్వారా తెలంగాణ మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ రూల్స్ 2020 అనుగుణంగా కో- ఆప్షన్ మెంబర్లను ఎన్నుకొనుటకు బుధవారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా ఉదయం 11.30 దాటినా కౌన్సిల్ సభ్యులు ఎవరూ హాజరుకానందున కొ-ఆప్షన్ సభ్యుల ఎన్నిక వాయిదా వేసినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన అధికారులు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22**

బెజ్జూర్ గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పీడీ ప్రకాశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం కావాలని లబ్ధిదారులకు సూచించారు.మండలంలో ఇప్పటివరకు ఉన్న ఎల్-3 ఇండ్ల సాంకేతిక సమస్యలను పూర్తిగా పరిష్కరించినట్లు తెలిపారు. అలాగే వివిధ గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న 25 ఇండ్ల సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారం రోజుల్లోగా బిల్లులు విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులు పనులను పూర్తిచేసిన వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎటువంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను త్వరగా నిర్మించుకొని స్వంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ బుక్య క్షత్రియ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ సాయి, పంచాయతీ కార్యదర్శి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## వర్షా కాలానికి ముందే అన్ని సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలో మరమ్మతులు పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 :**

వర్షాకాలానికి ముందే అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం మొగుళ్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మరమ్మతులు చేయాల్సిన పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ, మహాత్మ జ్యోతిబాపూలే, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మరమత్తులకు సంబంధించి ప్రతిపాదనలు అందజేయాలని ఆయన సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 31 పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్లు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలో నూరు శాతం మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టంచేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా పునరుద్ధరణ పనులను మే 10 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులకు అగ్రిమెంట్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. టెండర్ పూర్తి అయిన పనులను తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు "వెల్ఫేర్ వీక్" నిర్వహణలో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.వాటిలో ముఖ్యంగాఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ హాస్టళ్లను అధికారులు సందర్శించి హాస్టల్ భవనాలు, విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా చూడాలన్నారు.ఏప్రిల్ 23న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థులపురోగతి గురించిచర్చించడం,తల్లిదండ్రులను మాట్లాడించడం వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం చేయాలన్నారు .అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించాలని తెలిపారు ఏప్రిల్ 24 తేదీన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని,దీనిలో భాగంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం వివిధ అవకాశాలపై అవగాహన కల్పించడం,వాటిలో నమోదు అయ్యేలా చూడడం, ఉపాధి అవకాశాల కల్పించే ఉద్దేశంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూపాలపల్లి, కాటారం ఏటిసి కేంద్రాల్లో విద్యార్థులకు వృత్తి నైపుణ్యంతరగతులునిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 25 తేదీన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించిక్రీడలు, కళలు, హస్తకళలు, సంగీతం, డిజిటల్ లెర్నింగ్ మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగహన కల్పించాలని సూచించారు.ఏప్రిల్ 26 తేదీన బడిబాట /హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించాలని, దీనిలో భాగంగా పాఠశాలలో ఖాళీలను గుర్తించడం ప్రత్యేక డ్రైవ్ పెట్టి విద్యార్థులను గుర్తించాలని, అలాగే కమ్యూనిటీ ఇన్వాల్వెంట్ చేయడం ద్వారా ఖాళీ లను భర్తీ చేయాలని సూచించారు.వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమానికి రిపోర్టులు పంపాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, పీఆర్, గిరిజన, టీడబ్లుఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ సునీత, ఎంపిడివో సురేందర్, సర్పంచ్ విజయ, ప్రిన్సిపల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె వేళ డ్రైవర్లకు భరోసా

### పూర్తి భద్రత కల్పిస్తాం: ఎస్పీ నితిక పంత్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (మీడియా టుడే ప్రతినిధి) ఏప్రిల్ 22:**

ఆసిఫాబాద్, తెలంగాణ ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చిన సమ్మె నేపథ్యంలో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బస్సు సర్వీసులు ప్రభావితమయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రవాణా సౌకర్యాలను కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతోంది.ఈ సందర్భంగా ప్రైవేట్ హైర్డ్ బస్సుల డ్రైవర్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, తాత్కాలికంగా నియమించబడిన డ్రైవర్లందరూ ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. వారి భద్రత కోసం పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, అవసరమైన అన్ని విధాలుగా రక్షణ, సహకారం అందిస్తామని పేర్కొన్నారు.బస్సుల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు ముఖ్య కూడళ్ల వద్ద, బస్ స్టాండ్ల వద్ద, సున్నిత ప్రాంతాల్లో తగిన పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేక పర్యవేక్షణతో పాటు మొబైల్ పెట్రోలింగ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందరూ శాంతి భద్రతలను పాటిస్తూ పరస్పర సహకారంతో తమ విధులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, బస్సు సర్వీసులను అడ్డుకోవడం, డ్రైవర్లు లేదా సిబ్బందిని బెదిరించడం, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎటువంటి అపోహలకు లోనుకాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## వర్షా కాలానికి ముందే అన్ని సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలో

# మరమ్మతులు పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22**

వర్షాకాలానికి ముందే అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం మొగుళ్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మరమ్మతులు చేయాల్సిన పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ, మహాత్మ జ్యోతిబాపూలే, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మరమత్తులకు సంబంధించి ప్రతిపాదనలు అందజేయాలని ఆయన సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 31 పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్లు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలో నూరు శాతం మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టంచేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా పునరుద్ధరణ పనులను మే 10 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులకు అగ్రిమెంట్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. టెండర్ పూర్తి అయిన పనులను తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు "వెల్ఫేర్ వీక్" నిర్వహణలో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.వాటిలో ముఖ్యంగాఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ హాస్టళ్లను అధికారులు సందర్శించి హాస్టల్ భవనాలు, విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా చూడాలన్నారు.ఏప్రిల్ 23న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థులపురోగతి గురించిచర్చించడం,తల్లిదండ్రులను మాట్లాడించడం వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం చేయాలన్నారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించాలని తెలిపారు ఏప్రిల్ 24 తేదీన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని,నిలో భాగంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం వివిధ అవకాశాలపై అవగాహన కల్పించడం,వాటిలో నమోదు అయ్యేలా చూడడం, ఉపాధి అవకాశాల కల్పించే ఉద్దేశంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలునిర్వహించాలన్నారు .భూపాలపల్లి, కాటారం ఏటిసి కేంద్రాల్లో విద్యార్థులకు వృత్తి నైపుణ్యంతరగతులు నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 25 తేదీన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించిక్రీడలు, కళలు, హస్తకళలు, సంగీతం, డిజిటల్ లెర్నింగ్ మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగహన కల్పించాలని సూచించారు.ఏప్రిల్ 26 తేదీన బడిబాట /హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించాలని, దీనిలో భాగంగా పాఠశాలలో ఖాళీలను గుర్తించడం ప్రత్యేక డ్రైవ్ పెట్టి విద్యార్థులను గుర్తించాలని, అలాగే కమ్యూనిటీ ఇన్వాల్వెంట్ చేయడం ద్వారా ఖాళీ లను భర్తీ చేయాలని సూచించారు.వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమానికి రిపోర్టులు పంపాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, పీఆర్, గిరిజన, టీడబ్లుఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ సునీత, ఎంపిడివో సురేందర్, సర్పంచ్ విజయ, ప్రిన్సిపల్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లిలో ఘనంగా ధరిత్రీ దినోత్సవం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్ మరియు ఎంబీఏ) కళాశాలలో "ధరిత్రీ దినోత్సవం (ఎర్త్ డే )"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు మన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం, అరణ్య వినాశనం, వాతావరణ మార్పులు వంటి సమస్యలు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ, శక్తి ఆదా వంటి చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పును తీసుకురాగలమని సూచించారు. విద్యార్థులు తమ దైనందిన జీవితంలో పర్యావరణానికి హాని కలిగించని అలవాట్లను అలవరచుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి మొక్కను ఒక బాధ్యతగా తీసుకుని వాటిని సంరక్షించాలని, భవిష్యత్తులో ఇవే మనకు ఆక్సిజన్, నీడ, జీవనాధారంగా నిలుస్తాయని తెలియజేశారు. అదనంగా "గ్రీన్ క్యాంపస్" లక్ష్యంతో కళాశాల ప్రాంగణాన్ని మరింత హరితంగా మార్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ



పరిరక్షణపై అవగాహన కల్పించే నినాదాలు, చిన్న చర్చలు కూడా నిర్వహించబడినాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఎన్.సి.సి కేర్ టేకర్ మరియు ఏవో చిరంజీవి, వివిధ విభాగాల అధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, శ్రీను, రవి కుమార్, బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మి, రేహమతి, రామయ్య, కళాశాల మరియు ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## మన పోలీస్ - మన ఊరు "

**అకునూరు గ్రామాన్ని సందర్శించిన**

**సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్**




**చిగురు మామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 22**

సిద్దిపేట జిల్లా ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన "మన పోలీస్ - మన ఊరు " కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలం అకునూరు గ్రామాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, సందర్శించారు .గ్రామానికి విచ్చేసిన సీపీ కి గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన 16 సిసిటివి కెమెరాలను, పాఠశాలలో 4 సిసిటివి కెమెరాలను సీపీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా సిపి. స్థానిక శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిబంధనలు మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత థీమ్‌తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు అనంతరం పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలను మరియు గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. పోలీస్ బృందం మరియు గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా రూపంలో అవగాహన కల్పించగా..పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.పోలీస్ కమిషనర్ ప్రసంగం ముఖ్య అంశాలు:

**ఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.**

"ఏప్రిల్ 1న ప్రారంభమైన 'మన పోలీస్-మన ఊరు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గత వారం పుల్లూరు గ్రామాన్ని, బుధవారం అకునూరును సందర్శించడం సంతోషంగా ఉంది. పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదు, మన పోలీస్ అనే భావన ప్రజల్లో కలగాలి. గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం, డ్రగ్స్, మద్యం అలవాట్లు వంటి సమస్యలపై మాకు వినతులు వస్తున్నాయి. వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుగొంటాం. మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు, పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు, మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని నమ్ముతున్నాం. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని, గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, స్థానిక ఏసిపి సదానందం, స్థానిక సి ఐ రమేష్ , చేర్యాల ఎస్ ఐ అపూర్వరెడ్డి,పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తాం

**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్**

**కార్డు జారీ అయ్యేలా కృషి - తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**




**నిజామాబాదు, ఏప్రిల్ 22 (మీడియా టుడే ప్రతినిధి)**

అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యేలా తెలంగాణ మీడియా అకాడమీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ నగర ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు వెల్ నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జర్నలిస్టులకు లాంఛనంగా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ నాలుగవ విడత సమావేశం గురువారం జరగనుందని తెలిపారు. జర్నలిస్టు సంఘాలు, పాత్రికేయుల అభ్యర్థనల మేరకు అక్రిడిటేషన్ల జారీ కోసం ఉద్దేశించిన 252 జీఓలో అవసరమైన సవరణలు ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా అక్రిడిటేషన్లు జారీ అవుతాయని అన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ లు, కార్టూనిస్టులు, ఫిలిం, కల్చరల్ జర్నలిస్టులకు కూడా కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మీడియా అకాడమీ చర్యలు తీసుకుందని అన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని చెప్పారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే విధి విధానాల కోసం సబ్ కమిటీ వేశామని, కమిటీ నివేదిక మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జర్నలిజంతో సంబంధం లేని వారికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్లు జారీ కాకుండా చూడాలన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక సంఖ్యలో అక్రిడిటేషన్ కార్డులు ఉన్నాయని, ఇదివరకటి తరహాలోనే ఈసారి కూడా కార్డులు జారీ చేయబడతాయని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయమై రెండు మూడు రోజుల్లోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రితో భేటీ ఉందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని నమ్మకం ఉందన్నారు. కాగా, జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చి హెల్త్ కార్డులు అందించిన వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్యాన్ని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి, డీపీఆర్ఓ పద్మశ్రీ, వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు అసద్ ఖాన్, ముబీన్ పటేల్, భార్గవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, సుభాష్, వైస్ ప్రెసిడెంట్ బైస సంగీత, గోవింద్ రాజు,సతీష్ ,జాయింట్ సెక్రటరీ రవి ,అంజి,క్యాషియర్ రాజ్ కుమార్,కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కోదాడకు అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయాలి

**నిర్మాణంలో ఉన్న కోర్టు భవనానికి నిధులు మంజూరు చేయాలి**



**కోదాడ, ఏప్రిల్ 22 (మీడియా టుడే)-:**

కోదాడలో అదనపు జిల్లా న్యాయస్థానాన్ని మంజూరు చేయాలని కోరుతూ కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు కలిసి బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నేతృత్వంలో హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జి మాధవి దేవి, బిల్డింగ్ కమిటీ సభ్యులు, హైకోర్టు జడ్జిలు కార్తీక్ విజయ సేన రెడ్డి లను వారి ఛాంబర్‌లో భేటీ అయ్యారు. కోదాడలో కేసుల సంఖ్య మరియు భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని వారు వివరించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు, న్యాయవాదులకు ఎంతో సమయం, వ్యయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అలాగే కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ట్రెజరర్ కోడూరు వెంకటేశ్వరరావు, కల్చరల్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, నాగు బండి కృష్ణమూర్తి, అబ్దుల్ రహీం, కేఎల్ఎన్ ప్రసాద్, ఈసీ మెంబర్లు రంజాన్ పాషా, ధనలక్ష్మి, హేమలత, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో లేడీస్ జిమ్ జుంబా స్టూడియో ఏర్పాటు

**ఎమ్మెల్యే కూనంనేనితో ప్రారంభించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**పాల్వంచ : ఏప్రిల్ 22 (మీడియా టుడే )**

పట్టణ పరిధి 40వ డివిజన్ లో లేడీస్ జిమ్ ఌ జుంబా స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత హాజరయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు నిర్వాహకులను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం అనే విషయాలపై దృష్టి సారించడానికి సమయం కేటాయించలేకపోతున్నారు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు చాలా వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు కంప్యూటర్ల ముందు కూర్చోవడంతో శరీరానికి పూర్తిగా వ్యాయామం లేకుండా పోతుంది దీంతో శరీరం ఊబకాయం కి గురవుతుంది దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు వ్యాయామాన్ని జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,జిమ్ ట్రైనర్ సింధు,6వ డివిజన్ కార్పొరేటర్ బివిస్ రావు,



కార్పొరేటర్ అన్నపూర్ణ ,45వ డివిజన్ కార్పొరేటర్ దంతేబోయిన నరేష్, మాజీ పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం,యువజన కాంగ్రెస్ నాయకులు భరత్ మరియు పుర ప్రముఖులు,యువత,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పైపులైను గుంతల పరిశీలన

**మీడియా టుడే కథనానికి స్పందన**



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 22:**

రాయికల్ పట్టణంలోని 9వ వార్డులో తాగునీటి పైపులైను కోసం తవ్విన గుంతలను ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ నెల 21న మీడియా టుడే లో ప్రచురితమైన "సమావేశాలు సరే... మరమ్మత్తులు ఏవి" అనే కథనానికి స్పందించిన కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి, ఏఈ లక్ష్మి, అమృత్ 2.0 సిబ్బంది వార్డులో పైపులైను గుంతలను పరిశీలించి కాలనీ వాసులతో మాట్లాడారు. రెండు రోజులలో పనులు ప్రారంభించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని నాగరాజు, బత్తిని భూమయ్య, అమృత్ 2.0 సిబ్బంది, కాలనీ వాసులు తదితరులున్నారు.

# నోబెల్ అడిగితే ఇస్తారా...

**న్యూఢిల్లీ,**

నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హుడు లేడని పదే పదే నోబెల్ కమిటీకి సంకేతాలు పంపి.. పాకిస్తాన్ లాంటి దేశాలతో నామినేట్ చేయించుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు షాక్ తగిలింది. ఆయనకు శాంతి బహుమతి దక్కలేదు. ఎనిమిది యుద్ధాలు ఆపానని చెప్పడమే కాదు చాలా దేశాల నుంచి తన పేరు నామినేట్ చేయించుకున్నారు. చివరికి ఒక రోజు ముందుగా ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం చేయించారు. కానీ ఆయన పేరునుపట్టించుకోలేదు.

నోబెల్ శాంతి బహుమతి కావాలి అని చిన్నపిల్లాడు మారం చేసినట్లుగా మారం చేశారు ట్రంప్. ఎక్కడ యుద్ధం జరిగినా తానే ఆపానని ప్రకటించుకుంటూ వచ్చారు. ఆయన జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. ఆరు నెలలు తిరిగే సరికి ఎనిమిది యుద్ధాలు వచ్చాయి. ఎనిమిందింటిని ఆపేశారు. ఇది ఆయన చెప్పుకున్నదే. కానీ ఎవరూ తమ మధ్య యుద్ధంలో ట్రంప్ జోక్యం చేసుకున్నారని .. ఆపేశారని చెప్పలేదు. చివరికి పాక్ కూడా చెప్పలేదు. కానీ పాక్ ఆయనను నోబెల్ కు సిఫారసు చేసింది. ఆ దేశానికి అది తప్పదు. కానీ ట్రంప్ నకు అర్థం అయినా అర్థం కానిట్లుగా వ్యవహరించారు ఎందుకంటే ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ కు అయినా నోబెల్ కమిటీ లొంగుతుందనే. శాంతి బహుమతి అంటే దానికో విశేషమైన అర్థం ఉంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుండి అశాంతి సృష్టిస్తూనే ఉన్నారు. అత్యంత స్వార్థపూరితమైన విధానాలతో ప్రపంచంలోని అనేక దేశాలను ఇబ్బంది పెడుతున్నారు. సొంత ప్రజల జీవన ప్రమాణాల్ని తగ్గించేశారు. ఆయన దెబ్బకు అమెరికా ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఇతర దేశాలతో ఆయన దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కెనడాని కలుపుకుంటానని.. పనామా కాలువను లాగేసుకుంటానని చెబుతూంటారు. హమాస్ ను బెదిరించి సంతకం చేయించారు కానీ.. అలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని ఆయన గుర్తించడం లేదు. మొత్తంగా ట్రంప్ వల్ల శాంతి ఏమీ లేకపోగా.. ఎక్కువగా అశాంతి ఏర్పడుతోందని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

ట్రంప్ ఇప్పుడు ఏం చేస్తారనేది అందరిలో వస్తున్న ఆలోచన. ఎందుకంటే ఆయన ప్రతీకార మనస్థత్వంలో ఉండే అధ్యక్షుడు. నార్వేపై సుంకాలు విధిస్తారా అన్న చర్చలు వస్తున్నాయి. అలాగే ఎదురుదాడి చేస్తారని .. నోబెల్ విలువను తగ్గించేలా మాట్లాడతారని అందరికీ తెలుసు . అయితే ట్రంప్ నకు ఇప్పుడు రాకపోతే ఇంకెప్పుడు నోబెల్ శాంతి బహుమతి రాదని కాదు. ఆయన పాలనలో నిజంగా శాంతి ఏర్పడిందని భావిస్తే.. వచ్చే ఏడాది లేకపోతే .. ఆ తర్వాత అయినా నోబెల్ కమిటీ గుర్తిస్తుంది. అలా కాకుండా అశాంతితో రగిలిపోతే ఎప్పటికీ చాన్స్ ఉండకపోవచ్చు.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

**విజయవాడ**

ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నా యి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి. అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగు తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# స్కూళ్లలో ఏఐ కోర్సు...

**న్యూఢిల్లీ,**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సర్వాంతర్యామిగా పరిణమిస్తున్న క్రమంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే అన్ని రంగాల్లో ఏఐ రంగ ప్రవేశం చేసింది. ఇప్పుడు విద్యారంగంలోనూ పెను మార్పులకు తెరదించింది. ఈ క్రమంలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి మూడో తరగతి నుంచే అన్ని పాఠశాలల కరిక్యులమ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ని ప్రవేశపెట్టాలని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇక అన్ని తరగతుల విద్యార్థుల కోసం ఏఐ ఇంటిగ్రేషన్ ఫ్రేమ్ వర్క్‌ను కేంద్రం అభివృద్ధి చేయనుంది.వచ్చే రెండు మూడేళ్లలో విద్యార్థులు, టీచర్లు సమన్వయం చేసుకునేలా వేగంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా సుమారు కోటి మందికిపైగా టీచర్లకు ఏఐ టెక్నాలజీ విద్యపై దిశానిర్దేశం చేయడం సవాలుగా మారింది. అన్ని తరగతుల్లో ఏకీకరణకు సీబీఎస్ఈ ఫ్రేమ్ వర్క్‌ను అభివృద్ధి చేస్తోంది. పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేయడానికి ఉపాధ్యాయులు టూల్స్ ఉపయోగించేందుకు ఒక పైలట్ ప్రాజెక్ట్ ఇప్పటికే చేపట్టాం. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను సిద్ధం చేయడమే మా లక్ష్యమని కేంద్ర స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఇప్పటికే 18, 000 కి పైగా పాఠశాలలు 6వ తరగతి నుంచే 15 గంటల మాడ్యూల్‌లో ని స్కిల్ సబ్జెక్టుగా అందిస్తున్నాయి. ఇక 9 నుంచి 12 తరగతులు దీనిని ఐచ్ఛిక సబ్జెక్టుగా అందిస్తున్నాయి.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103